# విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

బుధవారం 25 సెప్టెంబరు 2024 8 పేజీలు


## ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్‌గా కొనకళ్ల

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : మచిలీపట్నం మాజీ ఎంపీ, కృష్ణాజిల్లా తెలు గుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావుకు ఏపిఎస్ ఆర్టీసీ పగ్గాలు అప్పగించారు. మంగళవారం సీఎం నారా చంద్రబాబు నాయుడు 20 కార్పొరేషన్లకు చైర్మన్‌లను నియమించారు. మచిలీపట్నం మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావుకు ఏపిఎస్ఆర్టీసీ చైర్మన్ పదవి లభించడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీనియర్ రాజకీయవేత్త, లౌకికవాది కొనకళ్ళకు ఈ పదవి రావడం పట్ల సర్వత్రా ఆనందం వ్యక్తం చేసారు. 2009, 2014లో మచిలీపట్నం లోక్‌సభకు వరుసగా రెండు పర్యాయాలు ఎంపీగా -మిగతా 2 లో ...

# వరద బాధితులకు అండగా..

### ముంపు ప్రాంతాల్లో విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ చేయూత

విశాలాంధ్ర-విజయవాడ: వరద ముంపు ప్రాంతాల్లో ఇబ్బంది పడిన విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ అండగా ఉంటుందని ఏఐఎస్ఎఫ్ నాయకలు అన్నారు. ఏఐఎస్ఎఫ్ నెల్లూరు జిల్లా సమితి, విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జక్కంపూడి పరిధిలోని వైఎస్ఆర్ కాలనీలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థికి నోటు పుస్తకాలు , పెన్నులు పెన్సిళ్లు, ఎరేజర్ షార్ప్నర్ స్కేల్ లాంటివి మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ విజయవాడ నగరంలో అనేక ప్రాంతాలు నీట మునిగాయన్నారు. అందులో ముఖ్యంగా జక్కంపూడి, అజిత్‌సింగ్ నగర్, కబేళ లాంటి ప్రాంతాల్లో చిన్న, పెద్ద అందరూ -మిగతా 2 లో ...

## ఏపీ పద్మశాలి వెల్ఫేర్ & డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌గా నందం

విశాలాంధ్ర-మంగళగిరి : ఏపీ పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నందం అబద్దయ్య నియమితులయ్యారు. టీడీపీ ఆవిర్భావం నుంచి నేటి వరకు పార్టీ బాటలో నడుస్తున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో మంత్రి నారా లోకేష్‌కు కుడి భుజంగా పనిచేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ కష్టకాలంలోనూ అండగా నిలిచారు. మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లుగా పనిచేసిన మాజీ మంత్రి ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు, మాదాల రాజేంద్ర, పోతినేని శ్రీనివాసరావు, గంజి చిరంజీవిలతో పనిచేశారు. ఆదేబాటలో మంత్రి నారా లోకేష్‌తో కలసి పనిచేస్తున్నారు. క్రమశిక్షణ, పార్టీ విధేయతతో -మిగతా 2 లో ...

## సమస్యలు పరిష్కరిస్తాం

-మంత్రి నాదెండ్ల మనోహర్

విశాలాంధ్ర- తెనాలి : 100 రోజులు ఎన్‌డిఏ ప్రభుత్వ పాలన అయిన సందర్భంగా తెనాలిలో మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రజల సమస్యలు తీర్చడానికి మంగళవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నూతన వాట్సప్ నెంబరు 7659935993ను ప్రారంభించారు. ఈ నెంబరుతో క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు పరిష్కరించాలని చెప్పారు. నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ తెనాలి నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై పంచాయితి, పోలీసు, మునిసిపాలిటి, హౌసింగ్ ఆసుపత్రి తదితర 11 శాఖలకు -మిగతా 2 లో ...

## దసరా ఉత్సవాలకు
# రూ.14 కోట్ల బడ్జెట్

### గతేడాది ఖర్చు రూ.11 కోట్లు... ఆదాయం రూ.14.7 కోట్లు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : నగరంలోని ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో అక్టోబర్ 3 నుంచి 12వ తేదీ వరకు జరగనున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు దుర్గ గుడి అధికారులు ప్రాథమికంగా రూ.14 కోట్లతో బడ్జెట్‌ను రూపొందించారు. ఉత్సవాలు సమీపిస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ శాఖతో పాటు ఆలయ అధికారులు మౌలిక సదుపాయాలు తదితరాలపై దృష్టి సారించి ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఆశించిన భక్తుల రద్దీకి అనుగుణంగా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భవానీలతో సహా 15 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేయగా, అంతకుముందు సంవత్సరం ఉత్సవాల్లో 12.02 లక్షల మంది భక్తులు వచ్చారు. రాబోయే ఉత్సవాల కోసం అధికారులు రూ.14 కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదించారు, గత ఏడాది రూ.11 కోట్ల వ్యయంతో పోలిస్తే రూ.3 కోట్లను అధికారులు పెంచారు. ఈ బడ్జెట్‌లో వినాయక దేవాలయం నుండి దుర్గ గుడి వరకు క్యూ లైన్ల నిర్మాణం సహా పలు ఏర్పాట్లకు ఖర్చు చేయనున్నారు. అలాగే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు కృష్ణానది ఘాట్‌లలో షవర్ల ఏర్పాటు, తలనీలాల సెంటర్లు, ప్రసాదం కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా క్యూలైన్లలో భక్తులకు తాగునీరు, పాలు, అల్పాహారం, ఇతర సౌకర్యాల ఏర్పాటును ఈ బడ్జెట్ నుంచే ఖర్చు చేయనున్నారు. గతేడాది దసరా ఉత్సవాల సందర్భంగా ఆలయానికి -మిగతా 2 లో ...

## వరద ముంపు ప్రాంతాల్లో
# పారదర్శకంగా నష్టగణన

- నేడు బాధితుల ఖాతాల్లో నష్ట పరిహారం జమ
- 38వ వార్డు ఎన్యూమరేషన్ పరిధిలో లేనందునే సర్వే నిర్వహించలేదు : కలెక్టర్ డా. జి.సృజన

విశాలాంధ్ర-విజయవాడ: ముంపు ప్రభావిత 179 సచివాలయాల పరిధిలో అత్యంత పారదర్శకంగా నష్ట గణన ప్రక్రియను పూర్తిచేసి, రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన మంగళవారం తెలిపారు. ఈ నెల 25న బాధితుల ఖాతాల్లో డీబీటీ విధానం ద్వారా నేరుగా పరిహారం మొత్తాన్ని జమచేయనున్నట్లు వెల్లడించారు. అర్హుల జాబితాలను సచివాలయాల్లోనూ ప్రదర్శించినట్లు తెలిపారు. వివిధ కారణాల వల్ల ఎన్యూమరేషన్ సమయంలో ఇళ్లవద్ద లేని వారిని కూడా ప్రత్యేక బృందాలతో ఆది, సోమవారం ప్రత్యేకంగా నమోదు చేసినట్లు వివరించారు. అయితే 38వ వార్డు నివాసితులు కొందరు తమను కూడా ముంపు బాధితుల జాబితాలో చేర్చాలంటూ విజ్ఞప్తి చేస్తున్నారని.. ఈ వార్డు ఎన్యూమరేషన్ పరిధిలోకి రాదని.. అందువల్లే సర్వే నిర్వహించలేదని వివరించారు. ప్రత్యేక బృందాలను పంపించడం జరిగిందని.. ఈ బృందాల విచారణలో -మిగతా 2 లో ...

# లక్ష్యాల మేరకు రుణాలు

### జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జిల్లాలో బ్యాంకర్లు వార్షిక రుణ ప్రణాళికలో నిర్దేశించిన లక్ష్యాలు మేరకు ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలకు సక్రమంగా రుణాలను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి బ్యాంకర్లను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ మినీ హాల్లో జరిగిన బ్యాంకర్ల జిల్లా స్థాయి కన్సల్టేటివ్ కమిటీ(డీసీసీ), జిల్లా స్థాయి రివ్యూ కమిటీ(డీఎల్ఆర్‌సీ) సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, అసిస్టెంట్ కలెక్టర్ పొవర్ స్వప్నిల్ జగన్నాథ్‌తో కలిసి మంగళవారం పాల్గొన్నారు. సమావేశంలో అజెండాకు సంబంధించిన అంశాలపై కలెక్టర్ మాట్లాడుతూ వార్షిక రుణ ప్రణాళిక మొదటి త్రైమాసికంలో ప్రాధాన్యత, ప్రాధాన్యేతర రంగాలకు కేటాయించిన లక్ష్యాల మేరకు బ్యాంకర్లు రుణాలను మంజూరు చేయాలన్నారు. జిల్లాలో ఆగస్టు చివర సెప్టెంబర్ మొదటి వారంలో కురిసిన -మిగతా 2 లో ...

## సాయం కోరిన బాధితులపై లాఠీచార్జ్ సిగ్గుచేటు

సీపీఐ నగర కార్యదర్శి, జి.కోటేశ్వరరావు - 2లో..

# సాయం కోరిన బాధితులపై లాఠీచార్జ్ సిగ్గుచేటు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వరదను జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. మంగళవారం విద్యాధరపురం 38, 39వ డివిజన్‌లోని లాఠీ చార్జ్ చేసిన బాధితులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాన్ని కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి తక్షణం సాయం అందించాలన్నారు. రూ.10వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఇండ్లు దెబ్బతియని తెలిపారు. వాహనాలు పూర్తిగా నీట మునిగాయన్నారు. విజయవాడ విద్యాధరపురంలోని 38, 39వ డివిజన్ వరద బాధితుల సాయం కోసం రోడెక్కితే వారి పై లాఠీ చార్జ్ చేయడం సిగ్గుచేటన్నారు. సుమారు 190 కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలని చెప్పారు. వరద ముందవులో నగరంలోని 32 డివిజన్‌లు నీట మునిగాయని ముందుగానే చెప్పామన్నారు. బీజేపీ ఎమ్మెల్యేగా సుజనా చౌదరి ఉన్నారు. వరదను జాతీయ విపత్తుగా ప్రకటించమని కేంద్ర దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నయం కూడా చేయలేదన్నారు. కేంద్ర ద్వారా నిధులు తీసుకువచ్చి వరద బాధితులను ఆదుకోవాలన్నారు. ఇలా జరగకపోవడంతోనే వరద బాధితులు రోడెక్కె పరిస్థితి ఏర్పడిందన్నారు. 38, 39వ డివిజన్‌లో ఎన్యుమరేషన్ జరగలేదన్నారు. ఆ డివిజన్‌లోని ప్రజలు వరద ముంపులోనే ఉన్నారన్నారు. వారి ఇళ్లు పూర్తిగా నీట మునిగిందన్నారు. అన్ని రకాలు నష్టపోయారన్నారు. కన్నీటితో వరద బాధితులుగా గుర్తించమని అడిగితే వారి పై లాఠీ చార్జ్ చేయడం దారుణమన్నారు. లాఠీ చేసిన వారి పై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. బాధితులకు న్యాయం చేసి మంచి ప్రభుత్వం అనిపించుకోవాలని సూచించారు. ఇలా ప్రజల పై లాఠీలతో తిరిగబడితే ప్రజల పక్షన ఎర్రజెండా అండగా ఉంటుందన్నారు. వెంటనే జిల్లా అధికారులు వారికి న్యాయం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శివర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు కంచర్ల నాగేశ్వరరావు, డివిజన్ పార్టీ నాయకులు కోట రాంబాబు, నడకుదుటి వెంకటేశ్వరరావు, ఎస్‌కే.శంషుద్దీన్, సిహెచ్. నాంచారమ్మ, గూడెల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్‌గా కొనకళ్ల

ఎన్నికయ్యారు. పదేళ్లపాటు పార్లమెంట్ సభ్యునిగా పనిచేసిన కొనకళ్లకు ఎలాంటి అవినీతి మరకలు అంటలేదు అనేది జనుల నానుడి. కృష్ణాజిల్లా లోని మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూటమి జెండా ఎగురవేయడానికి ఆయన చేసిన కృషి అభినందనీయం.

## ఏపీ పద్మశాలి వెల్ఫేర్ & డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నందం

పాతతరం నుంచి నేటితరం నేతలతో కలసిపోయి పనిచేస్తున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో రాజకీయ సుపరిచితుడు, సౌమ్యుడు, వివాదరహితుడైన మంగళగిరి నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త నందం అబద్ధయ్యకు రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పోస్టులలో ఏపీ పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నందం అబద్ధయ్యకు తొలి ప్రాధాన్యత లభించటం పట్ల హర్షం వ్యక్తం అవుతుంది. తొలితరం నేతకు న్యాయం జరిగిందని, పార్టీ శ్రేణులే కాక, రాజకీయ వర్గాలు, నియోజకవర్గ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తనకు రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవి ఇచ్చినందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు నందం అబద్ధయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వరద బాధితులకు అండగా..

అనేక రకాలుగా ఇబ్బంది పడ్డారని చెప్పారు. ఆర్థికంగా నష్టపోయారన్నారు. బాధితులను ఆదుకోటం కోసం ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి స్వచ్ఛందంగా ఇంటింటికి కేజీ బియ్యం, కూరగాయలు అందిస్తున్నారని తెలిపారు. విద్యారంగానికి వచ్చేసరికి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ఏఐఎస్ఎఫ్ విజయవాడ నగర సమితి, నెల్లూరు జిల్లా సమితి నాయకత్వం వివిధ పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లి వరద బాధిత విద్యార్థులు పుస్తకాలు అన్ని వరదముంపు గురై చదువుకోవటానికి ఇబ్బందులు పడుతున్నారని వివరించటం జరిగిందన్నారు. దీంతో బాధిత విద్యార్థులకు అవసరమైన నోటు పుస్తకాలు ,పెన్నులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వాళ్లకు తోచినంత అందించడం జరిగిందన్నారు. విజయవాడ , నెల్లూరు నగరంలో సేకరించిన వస్తువులన్నీ తీసుకువచ్చి జక్కంపూడి పరిధిలో ఉన్న వైఎస్ఆర్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో 400 మంది విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ దోనేపూడి శంకర్ మాట్లాడుతూ విద్యార్థుల హక్కుల కోసం పోరాటాలు చేయటమే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ఏఐఎస్ఎఫ్ ముందుంటుందని చెప్పారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ విజయవాడ నగర కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడయ్య , కొట్టు రమణారావు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కాణాల శివారెడ్డి సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్, కోశాధికారి ఎం.సాయి కుమార్, ఏఐఎస్ఎఫ్ కృష్ణాజిల్లా కన్వీనర్ సాదిక్ బాబు, విజయవాడ నగర అధ్యక్షులు రంజిత్ సహాయ కార్యదర్శి సుధీర్ నాయకులు కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరిస్తాం

సంబంధించిన అంశాలు ఉదహరిస్తూ సమస్య సింపుల్‌గా తీసుకొని పరిష్కరిస్తామన్నారు. మహిళలకు, వృద్ధులకు, గంజాయి, రేషన్, గుట్కా నివారణకు తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల వరద ముంపుకు గురైన ప్రాంతాలలో సహాయక చర్యలు, పారిశుద్ధ్య కార్యక్రమాల్లో పాల్గొన్న తెనాలి మున్సిపాలిటీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న, మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రాంతాల్లో పారదర్శకంగా నష్ట గణన

38వ వార్డు నివాసితులు అర్హులు కాదని గుర్తించినట్లు కలెక్టర్ సృజన స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ న్యాయం: ముంపు ప్రాంతాల్లో కుటుంబాలకు జరిగిన నష్టాన్ని 1500 బృందాలతో అంచనా వేయడం జరిగిందని.. ఐఏఎస్ అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణలో ఎన్యూమరేషన్ ప్రక్రియ అత్యంత పారదర్శ కంగా, జవాబుదారీతనముతో జరిగిందని కలెక్టర్ డా. సృజన తెలిపారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఉండేందుకు జిల్లా స్థాయి అధికారులతో రీ వెరిఫికేషన్ ప్రక్రియను కూడా నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి బాధిత కుటుంబానికి కలిగిన నష్టాన్ని నమోదు చేయడం జరిగిందన్నారు. ఇంత చేసినప్పటికీ ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే వారి దరఖాస్తులను కూడా పరిశీలించి ప్రతి ఒక్కరికి న్యాయం చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి భరోసా కల్పించారని.. ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరమే లేదని కలెక్టర్ సృజన స్పష్టం చేశారు.

## లక్ష్యాల మేరకు రుణాలు

భారీ వర్షాలు, వరద ముంపు వలన వ్యవసాయ, ఉద్యాన పంటలతో పాటు పశు సంవర్ధక, మత్స్య, చేనేత రంగాలకు నష్టం వాటిల్లిందని, వరద ముంపు వల్ల చాలా ప్రాంతాల్లో ఇల్లు దెబ్బతిన్నాయన్నారు. వరద ముంపును ఎస్ఎల్‌బీసీ ప్రకృతి వైపరీత్యంగా ప్రకటించినందున ఆర్బీఐ నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం వ్యవసాయ, వ్యక్తిగత, వాణిజ్య రుణాలను బ్యాంకర్లు రీ షెడ్యూల్, రీస్ట్రక్చరింగ్ చేయాలన్నారు. దీని కోసం బ్యాంకర్లు ప్రభుత్వం వరద ముంపు పరిహారం మంజూరు చేసిన కుటుంబాల వివరాలను ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీసీసీ కన్వీనర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్, డీజీఎం ఎస్.జవహర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మహిపాల్ రెడ్డి, ఆర్‌బీఐ మేనేజర్ ఏ.నాగ ప్రవీణ్, పీడీ డీఆర్డీఏ హరిహరనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ సభ్యుడు దోమ్నిక్ రాజు ఆకస్మిక మృతి

- జి.కోటేశ్వరరావు నివాళి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారత కమ్యూనిస్టు పార్టీ 45వ డివిజన్ శాఖ పార్టీ సభ్యులు కామ్రేడ్ యరసాని దోమ్నిక్ రాజు ఆకస్మికంగా మృతి చెందారు. దోమ్నిక్ రాజుకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరి కుటుంబ జోజినగర్‌లో నివాసముంటుంది. దోమ్నిక్ తండ్రి, అన్నా పార్టీ సభ్యులుగా ఉన్నారు. భవానీపురం ప్రాంతాల్లో పార్టీ నిర్వహించే కార్యక్రమాల్లో వీరి కుటుంబం చురుగ్గా పాల్గొంటారు. యువజన సమాఖ్య కార్యకర్తగా పార్టీలో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అన్న జోసెఫ్ ప్రస్తుతం 45వ డివిజన్ పార్టీ సహాయ కార్యదర్శిగానే ఉన్నారు. మరణ వార్త తెలియగానే సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు వాటి ఇంటి వద్ద ఉంచిన భౌతికయాన్ని సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పార్టీ నగర కార్యవర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ, స్థానిక పార్టీ నాయకులు గోమతోటి రాంబాబు, కొత్తపల్లి పిచ్చయ్య, గూడెల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలకు రూ.14 కోట్ల బడ్జెట్

రూ. 14.71 కోట్ల ఆదాయం సమకూరింది. దీని ఆధారంగా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఈ ఏడాది 14 కోట్ల బడ్జెట్ ప్రతిపాదనలు చేశారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన అధ్యక్షతన జరగనున్న సమన్వయ సమావేశంలో తుది బడ్జెట్‌ను ఆమోదించనున్నారు. దసరా ఉత్సవాల ఏర్పాట్లపై ఇప్పటికే దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ సత్యనారాయణ, ఆలయ అధికారులు సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఇటీవల కలెక్టర్ డాక్టర్ జి. సృజన, విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి) తొలి సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు, భద్రతా చర్యలపై చర్చించారు.

## దుర్గ గుడి ఈఓ రామారావు డిప్యుటేషన్ మరో రెండు నెలలు పొడిగింపు

ప్రస్తుతం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం (కనక దుర్గ దేవాలయం) కార్యనిర్వహణాధికారి (ఈవో)గా పనిచేస్తున్న డిప్యూటీ కలెక్టర్ కేఎస్ రామారావు డిప్యుటేషన్ వ్యవధిని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రెండు నెలలు పొడిగించింది. ఈ మేరకు దేవదాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ సత్యనారాయణ జీఓఆర్‌టీ నంబర్ 660ను సోమవారం జారీ చేశారు. దుర్గ గుడి ఈఓ రామారావు గత ఏడాది అక్టోబర్ 10న దుర్గ గుడి ఈఓగా బాధ్యతలు స్వీకరించారు, వాస్తవానికి ఆయన డిప్యుటేషన్ కాలం ఈ ఏడాది అక్టోబర్ 9తో ముగియనుంది. అయితే, దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అక్టోబర్ 3న ప్రారంభమై అక్టోబర్ 12న ముగియనున్న దృష్ట్యా, ఉత్సవాలను సజావుగా నిర్వహించేందుకు ఆయన డిప్యుటేషన్‌ను పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

## ఇంద్రకీలాద్రిపై అక్టోబర్ 3 నుంచి శరన్నవరాత్రి వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ (ఇంద్రకీలాద్రి): ఇంద్రకీలాద్రి పై అక్టోబర్ 3వతేదీ నుంచి 12వతేదీ వరకు దసరా ఉత్సవాలు జరగనున్నాయి. మంగళవారం మహామండపంలోని 7వ అంతస్తులో దసరా ఉత్సవాలకు సంబంధించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్(చిన్ని), స్థానిక ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఆలయ ఈవో రామారావు దసరా ఉత్సవాల పోస్టర్‌ను అధికారంగా ఆవిష్కరించారు.

## స్వచ్ఛతహీ సేవ కార్యక్రమాలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని మహేశ్వరపురం, భూషణగుళ్ళ గ్రామాలలో స్వచ్ఛత హీసేవ కార్యక్రమాల్లో భాగంగా సీజన్ వ్యాధులు సోకకుండా పారిశుద్ధ్య పనులు మంగళవారం జరిగాయి. మహేశ్వరపురంలో స్మశాన వాటికలో జంగిల్ క్లియరెన్స్ అండ్ లెవలింగ్ ను ప్రొక్లైన్ సహాయంతో సర్పంచ్ జువ్వనపూడి రాజు ఆధ్వర్యం లో జరిగింది. రోడ్ల ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు, ముళ్లపదలను తొలగించారు.

## పేదల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది : ఎమ్మెల్యే యార్లగడ్డ

విశాలాంధ్ర-గన్నవరం : పేద ప్రజల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు . కూటమి ప్రభుత్వ పాలన 100 రోజుల పూర్తయిన సందర్భంగా మంగళవారం ఉంగుటూరు మండలం అముదాలపల్లి, కొయ్య గురపాడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వమని ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ శాసనసభ్యులు దాసరి బలవర్ధన్ రావు , మండల పార్టీ అధ్యక్షులు ఆరుమళ్ళ కృష్ణా రెడ్డి , నీటి పారుదల సంఘం అధ్యక్షులు ఆళ్ల గోపాల కృష్ణ , సర్పంచ్ కొరివి మాధవి , టీడీపీ మహిళా నేతలు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి నున్నలో పొంగిన పెద్దవాగు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : విజయవాడ రూరల్ మండలం నున్నలోని మంగళవారం కురిసిన భారీ వర్షానికి స్థానిక పెద్ద వాగు పొంగి ప్రవహించింది. వాగు ఉధృతంగా ప్రవహించడంతో చినకంచి సమీపంలోని నున్న-వికాస్ కళాశాల రహదారిలోని నున్న, జగనన్న కాలనీ, వికాస్ కళాశాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వికాస్ కాలేజీ విద్యార్థులతోపాటు స్థానిక తోటలలోకి పశువులను తోలుకువెళ్లిన సుమారు 200 మంది వాగు అవతలవైపున చిక్కున్నారు. కొండ ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసిన ప్రతిసారీ పెద్దవాగు పొంగి ప్రవహించడం, రాకపోకలకు సుమారు రెండు మూడు గంటలపాటు అంతరాయం కలగడం సర్వసాధారణంగా మారింది. నున్న - వికాస్ కాలేజీ రోడ్డులో గత ప్రభుత్వం జగనన్న కాలనీని నిర్మించింది. ప్రస్తుతం ఆ కాలనీలో సుమారు 500 మంది నివాసం ఉంటుండగా, వేలాది మంది విద్యార్థులు వికాస్ కాలేజీలో విద్యాభ్యాసం చేస్తున్నారు. సాయంత్రం వేళ భారీ వర్షం కురవడంతో కొద్ది మంది మాత్రమే విద్యార్థులు నున్న గ్రామంలోకి రాలేని పరిస్థితి నెలకొంది. నున్న - వికాస్ కాలేజీ రోడ్డులో ఎవరూ వాగు దాటకుండా చర్యలు చేపట్టారు. ఇదిలావుండగా, భారీ వర్షాల వల్ల తరచూ వాగు పొంగి ప్రవహిస్తోందని, ఈ నేపథ్యంలో చిన కంచి వద్ద నున్న - వికాస్ కాలేజీ రోడ్డులో వాగుపై బ్రిడ్జిని నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.


**లింక్ డాక్యుమెంట్స్ పోయినవి**

ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ వన్‌టౌన్, భవానీపురం, ఆర్.టి.సి. వర్క్‌షాపు రోడ్డు మారుతీ సుజికీ షోరూం దగ్గర, 2వ లైన్, ఎస్.ఎస్.ఐకాన్, 1వ ఫ్లోర్, ఫ్లాట్ నెం.101రు కాపురస్తులు **మైలవరపు సుబ్బారావు గారి కుమారుడు మైలవరపు ఉమా మహేశ్వరరావు** వయస్సు 55 సం॥లు. శ్రీ విజయవాడ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, **ద.నెం.3752/2010రు॥గా** రిజిష్టరు చేయించుకున్న రీత్యా నాకు సర్వహక్కులతో సంక్రమించిన స్థిరాస్తి అనగా విజయవాడ వన్‌టౌన్ విద్యాధరపురం విలేజ్ పోర్షన్, చిట్టినగర్‌లోని కలరా హాస్పటల్ సమీపంలో గల దీనదయాళ్ నగర్‌లో యున్నట్టి ఆస్తికి **ఆర్.ఎస్.నెం.150/1ఎ, మున్సిపల్ వార్డు నెం.512రు, అసెస్మెంట్ నెం.35440రు,** డోర్ నెం. 5-7/8-56/1రు దాఖలా అని నిర్దిష్టపు **చ॥గు॥ 25.0లు** స్థలమున్నా పట్నాయక్ టవర్స్ అను పేరుగల అపార్ట్‌మెంట్సులోని థర్డ్‌ఫ్లోరులోని ఫ్లాట్ నెం. **"ఎఫ్"రు** గల ఫ్లాట్ కట్టడములుగల స్థిరాస్తిని నేను నా స్వాధీనంలో ఉంచుకొని సర్వహక్కులతో అనుభవించుచూ ఉన్నాను. నా స్థిరాస్తి తాలూకు ఒరిజినల్ దస్తావేజు అందుకు సంబంధించిన లింకు ఒరిజినల్ దస్తావేజులను **ది. 21-8-2024వ** తేదీన సామానులు, నా ఇంటికి సంబంధించిన దస్తావేజులు తీసుకొని వెళ్ళుచుండగా భవానీపురం మార్గమధ్యలో దస్తావేజులలోని **విష్ణు మొలకుల రామతీర్థగారి పేరుతో గల దస్తావేజు నెం.10527/2006రు** లింకు ఒరిజినల్ విక్రయ దస్తావేజు యెచటనో జారి పడిపోయినది. ఎంత వెతికిననూ నాకు దొరికియుండలేదు. సదరు దస్తావేజును నేను ఎక్కడా తనఖాగానీ, హామీగాని యుంచలేదు. భవిష్యత్తులో సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల వారు దుర్వినియోగం చేస్తే వారిపై చట్టపరంగా క్రిమినల్, సివిల్ చర్యలు తీసుకోబడును. ఈ లింక్ డాక్యుమెంట్సు ఎవరికైనా దొరికితే దయచేసి ఈ ఫోన్ నెంబరుకు **9652365819కు** తెలుపగలరు.

## అగ్నిమాపక కేంద్రాల్లో ఆధునిక సదుపాయాలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: జిల్లావ్యాప్తంగా అగ్నిమాపక, విపత్తుల నిరోధకశాఖలో ఆధునిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆశాఖ జిల్లా సహాయ సంచాలకుడు జి.శ్రీనివాసరెడ్డి తెలిపారు. విస్సన్నపేట అగ్నిమాపక కేంద్రాన్ని మంగళవారం పరిశీలించి, మాట్లాడుతూ, విపత్తులు, అగ్నిప్రమాదాల కారణంగా తలెత్తే ప్రాణ, ఆస్తి నష్టం తగ్గించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. విస్సన్నపేట అగ్నిమాపకశాఖ అధికారి కె.ఎస్.హెచ్.భరత్ భూషణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## విపత్తుల నిర్వాహణపై అవగాహన

విశాలాంధ్ర-అవనిగడ్డ : జాతీయ సేవా పథక దినోత్సవం సందర్భంగా విపత్తుల నిర్వాహణపై అవగాహన కార్యక్రమం జాతీయ సేవా విభాగం ప్రోగ్రామ్ అధికారిణి డాక్టర్ ఎ వీరకుమారి ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫైర్ స్టేషన్ ఫైర్ అధికారి ఎస్‌వివి ప్రసాద్ ముఖ్య అతిధిగా రెడ్ క్రాస్ సొసైటీఅవనిగడ్డ బ్రాంచ్ చైర్మన్ వంగర శేషగిరిరావులు అతిధిగా హాజరై అవగాహన కల్పించారు. యు ఏడుకొండలు, ఎఫ్ ఎం జి యువ రాజు సిబ్బంది పాల్గొన్నారు.

## కరకట్ట రహదారికి మరమ్మతులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చొరవతో జంగిల్ క్లియరెన్స్ చేయడంతో కరకట్ట మార్గానికి మోక్షం కలిగింది. మంగళవారం అవనిగడ్డ పంచాయితీ వారి మిషన్ ద్వారా జంగిల్ క్లియరెన్స్ చేయించి కరకట్ట మార్గాన్ని రాకపోకలకు వీలుగా బాగుచేయించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, కర్రా సుధాకర్, ఘంటశాల రాజమోహన్‌రావు (కన్నయ్య) పాల్గొన్నారు.

## రీజియన్ కాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యే మండలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : న్యూఢిల్లీ లోని పార్లమెంట్‌లో 10 వ కామన్ వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ఇండియా రీజియన్ కాన్ఫరెన్స్ రెండవ రోజుకు చేరుకుంది. మంగళవారం ఏపి అసెంబ్లీ తరుపున ఈ సదస్సుకు ప్యానెల్ స్పీకర్, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోక్ సభ స్పీకర్ ఓంబిర్లా అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో మండలి బుద్ధప్రసాద్ పాల్గొనగా వివిధ రాష్ట్రాల ఉభయ సభల నుండి వచ్చేసిన ప్రతినిధులతో లోక్ సభ స్పీకర్ ఫోటో దిగారు.

## ఎమ్మెల్యే, ఎంపీలను కలిసిన ఆలయ ఈవో

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: వేమవరంలోని కొండలమ్మ దేవస్థాన నూతన కార్యనిర్వాహణాధికారిగా నియమితులైన ఆకుల కొండలరావు మంగళవారం అమ్మవారి దర్శనం అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఆలయంలోని అన్ని అంశాలను, ఆలయ విధి విధానాలను సిబ్బంది ద్వారా తెలుసుకున్నారు. అనంతరం కొండలరావు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఎంపీ వల్లభనేని బాలశౌరి, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావును వెనిగండ్ల రాము స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి అమ్మవారి ప్రసాదాన్ని వీరికి అందించారు. వెనిగండ్ల రాము కొండలరావుకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆలయ అభివృద్ధికి కృషి చెయ్యాలని సూచించారు. అలాగే జిల్లాలోనే రెండో శక్తి పీఠంగా విరాజిల్లుతున్న కొండలమ్మ అమ్మవారి ఆలయంలో దేవి నవరాత్రులకు ఎంతో ప్రాముఖ్యత కలదని ఈ సారి ఆ వేడుకలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించి ఆలయ ప్రఖ్యాతలు పెంచే విధంగా కృషి చేయాలని కోరారు.

# పోలీసులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-చల్లపల్లి : ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేందుకు వెళ్లిన పోలీసులపై అక్రమార్కులు దాడి చేయడం మంచి పద్ధతి కాదని సీపీఐ కృష్ణా జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం చల్లపల్లిలోని చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఆదివారం రాత్రి నిమ్మగడ్డలో అక్రమ ఇసుక తరలిస్తున్నారనే సమాచారంతో అడ్డుకోవడానికి వెళ్లిన పోలీసులపై అక్రమార్కులు దాడికి దిగడం క్షమించరాని నేరమ్మన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలన్నారు. అక్రమార్కుల చర్యలపై అధికారులు కఠినంగా స్పందించకుంటే మరింతగా చెలరేగిపోయే అవకాశముందన్నారు. ఓల్టా చట్టాన్ని అధికారులు కఠినంగా అమలు చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పదే పదే చెబుతున్నప్పటికి ఇసుకసూరులు పెడ చెవున పెడుతున్నారన్నారు. ఘటన జరిగిన మరుసటి రోజునుండే యద్ధ బళ్ళ ద్వారా ఇసుక తరలిస్తున్నరన్నారు. గత ప్రభుత్వం లో అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు సీపీఐ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేశామని గుర్తు చేసారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పెనమత్స రాజారత్నం, నాగమల్లి, సిద్దాబత్తుల వాసు పాల్గొన్నారు.

## తిరుపతమ్మ ఆలయ ఈఓగా కిశోర్ బాధ్యతలు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో నూతన కార్యనిర్వాహణాధికారి భూపతిరాజు వెంకట సత్య నాగ కిషోర్ కుమార్ . మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. వారికి ఆలయ మర్యాదలతో సిబ్బంది స్వాగతం పలికారు. ముందుగా అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం, వేదపండితులు ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఏ ఇ ఓ. ఉమా పతి. ఆలయ సూపరింటెండెంట్. శ్రీనివాస్. ఆలయ సిబ్బంది వున్నారు.

## మేజర్ కాల్వ పూడికతీత

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : మండల టీడీపీ అధ్యక్షులు చింతల సీత రామయ్య ఆదేశాల మేరకు పెనుగంచిప్రోలు మేజర్ కాలువ పూడికతీత పనులు గురించి ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యని స్థానికులు కలిశారు. కాలువకు ఉన్న జంగిల్ మరియు షీల్డ్ తీయుట కొరకు ఫండ్స్ అవసరమై ఉన్నాయని తెలియజేస్తున్న ఎన్ఎస్పి ఏఈఈ గోపాల్ ఎన్ఎస్పి ఏఇ రాజు మరియు నీటి సంఘం అధ్యక్షులు కర్ల నాగేశ్వరావు ఎమ్మెల్యే తాతయ్య కు తెలిపారు.

## ప్రజాసంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నందిగామ: ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని నందిగామ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. మండలంలోని పల్లగిరి గ్రామంలో మంగళవారం జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై వందరోజులు పూర్తి అయిందన్నారు. ఇంత తక్కువ కాలంలోనే సీఎం చంద్రబాబు అనేక పథకాలను అమలు చేశారన్నారు.ముఖ్యంగా పింఛన్లపెంపు, ఉచిత ఇసుక పాలసీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు, మెగా డిఎస్సీ విడుదల,అన్న క్యాంటీ న్ల ప్రారంభం తదితర వాటిని చేపట్టి ఇది చేతల ప్రభుత్వం గా నిరూపణ చేశారని తెలిపారు. వంద రోజుల పాలన లో కూటమి ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేస్తూ సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బకాయిలు చెల్లించాలి

విశాలాంధ్ర-వత్సవాయి: మండలంలోని డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ రీఆర్గనైజ్డ్ టీచర్స్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం భీమవరం మక్కపేట గోపినేనిపాలెం చిట్యాల మంగొల్లు పెదమోదుగుపల్లి, కన్నెవీడు వత్సవాయి పోలంపల్లి తదితర గ్రామాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయిన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి శ్రీను మాట్లాడుతూ మూడేళ్లుగా ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను చెల్లించాలని ఇంగ్లీష్ మీడియంకు సమాంతరంగా తెలుగు మీడియం కొనసాగించాలనిఎప్పటి నుండో నిలిచిపోయిన నెలవారీ పదోన్నతులు నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రిప్రభాకర్ నాయకులు భానుప్రసాద్ అజ్మీరుశ్రీనివాసరావు యంద్రాతిమల్లేశ్వరరావు బుజ్జిబాబు జక్కారవీంద్రనాథ్ మోంగియా నాయక్ బెల్లంకొండ పూర్ణయ్యసంగెపుకిరణ్ కుమార్ షేక్.జాన్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## లడ్డూని కల్తీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-పమిడిముక్కల: పవిత్ర తిరుమల వెంకన్న ప్రసాదం లడ్డు నుంచి కల్తీ నెయ్యి తో కలుషితం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి అన్నారు.మంగళవారం మంటాడ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం లో లడ్డు కలుషితం జరగటం పై జనసేన తెదేపా నాయకులు ఆధ్వర్యంలో అపచార విముక్తి కి ప్రాయశ్చిత్త హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఓ మాధవీలత తెదేపా నాయకులు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్, నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్ పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర-2047లో ప్రజలు భాగస్వామ్యం కండి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయటం ద్వారా స్వర్ణాంధ్ర 2047లో భాగస్వాములు కావాలని కార్యక్రమ ప్రత్యేక అధికారి వసీం బేగ్ పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ కమీషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర ఆదేశాల మేరకు 12వ డివిజన్ అయ్యప్పనగర్‌లోని సచివాలయం 51 వద్ద ప్రత్యేక అధికారి వసీం బేగ్ ఆధ్వర్యంలో మంగళవారం వార్డు సభ విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో 100 రోజుల ప్రభుత్వ కార్యకలాపాలపై విపులంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి వసీం బేగ్ మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వమని ప్రచారం నిర్వహించటంతో పాటు విజన్ స్వర్ణాంధ్ర 2047 గురించి ప్రజలకు వివరించారు. 2047 విజన్ సాధనకు కీలక అంశాలపై చర్చించటంతో పాటు దాని లక్ష్యాలు, అందుకు ప్రజలు స్వచ్ఛందంగా చేయాల్సిన కృషిపై ఆయన స్వయంగా అవగాహన కల్పించారు. క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేయడం ద్వారా స్వర్ణాంధ్ర 2047లో చురుగ్గా పాల్గొనటంతో పాటు బ్రజలు తమ అమూల్యమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని ప్రజలను చైతన్య పర్చారు. ఇలాంటి మంచి కార్యక్రమాల్లో ప్రజలు స్వయంగా భాగస్వాములై విజయవంతం చేసేందుకు తమ వంతు బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పీ.సాయిబాబు, టీడీపీ డివిజన్ అధ్యక్షులు ఎస్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM - VII ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, VIJAYAWADA**
**M.V.O.P. NO. 1025 / 2007**

**Between :**
**Peetha Venkata Rao... Petitioner / Claimant**
**And**
**P. Daveedu (owner of the Auto) and others ... Respondents**

**To:**
**The 4th Respondent**
**V.Ramanjaneyulu, S/o Jagannatha Rao,**
Hindu, 52 years, owner of tipper bearing No. AP 30 T5524, D.No: 8-87, Ibrahimpatnam, Ibrahimpatnam Mandal, NTR District.

పై నెంబరు పిటీషన్‌లోని 4వ రెస్పాండెంట్‌కు శ్రీ కోర్టువారు సబ్ స్టిట్యూట్ సర్వీసు ద్వారా వాది యొక్క నోటీసు తీసుకొను నిమిత్తం వుత్తర్వులు జారీచేసి యున్నారు. కావున సదరు 4వ రెస్పాండెంట్ ది. 26-09-2024వ తేది ఉదయం గం. 10.30ని.లకు పై చెప్పిన కోర్టులో స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలెను, లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో తెలియపరచడమైనది.

**By order of the court**

**Sri. M. Samba Siva Rao,**
**Smt. M.V.L. Gopi Ratnam,**
**Sri. M. Koti Nagaiah,**
**Smt. P. Sai Sree**, Advocates,
D.No: 27-30-7, Akulavari street,
Governorpet, Vijayawada -2.
**Cell : 9948092920**
**Vijayawada, Date : 24-09-2024.**

# యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా !

గండ్లు పడుతున్న కరకట్ట
మాఫియా బెదిరింపులు
పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : నియోజకవర్గంలోని అవనిగడ్డ నాగాయలంక, కోడూరు, మోపిదేవి, చల్లపల్లి , ఘంటశాల మండలాల్లో రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తూ ఇసుక, బుసక మాఫియా రెచ్చిపోతున్నారు. వాహనాలను పోలీసులు పట్టుకున్నా నామమాత్రపు జరిమానాలతో వదిలేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ అధికారుల కనుసన్నలలోనే అక్రమ రవాణా జరుగుతుందని నదీతీర ప్రజలు ఆరోపిస్తున్నా.. మాకేంటిలే అన్నట్టుగా రవాణా కొనసాగుతుంది. నియోజకవర్గంలో అధికార ప్రతిపక్ష పార్టీలు ఇద్దరు కుమ్మక్కై రవాణాలను చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మోపిదేవి మండలం ఉత్తర చిరువోల్లంక, కోసూరువారిపాలెం, కె కొత్తపాలెం గ్రామాల్లో అక్రమంగా తరలిస్తూ ఉండగా, కోడూరు మండలంలోని విశ్వనాధపల్లి, కుమ్మరిపాలెం, ఊటగుండం, బసవవాని పాలెం నుండి బుసకను అక్రమంగా తరలిస్తూ ఎవరైనా అడ్డువస్తే తొక్కిస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. చల్లపల్లి మండలంలోని నిమ్మగడ్డ, నడకుదురు, వెలివోలు గ్రామాల నుండి ఇసుక, బుసక అక్రమ రవాణా యథేచ్ఛగా

కొనసాగిస్తున్నారు. ఆదివారం రాత్రి నిమ్మగడ్డ నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని పోలీసులకు సమాచారం రావడంతో అక్కడికి వెళ్ళిన పోలీసులపై ఇసుక మాఫియా తిరుగుబాటు చేశారు. చల్లపల్లి మండలంలో సింగిల్ నెంబర్ జూదం మర్రి చెట్టు ఊడల్లా పెరుగుతున్నప్పటికి అదుపుచేసేవారు కరువయ్యారు. నాగాయలంక మండలంలో ఇటీవల ఇసుక, రేషన్ బియ్యం అక్రమ రవాణా మూడు పువ్వులు, 6 కాయలుగా వర్ధిల్లుతుంది. నాగాయలంక ఎస్ఐ అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను అదుపులోనికి తీసుకున్నా.. వదిలేశారు. కోడూరు మండలం నుండి 70,80 టన్నుల బరువుగల టిప్పర్లు ఉపకాలి, సంగమేశ్వరం నడుమ ఉన్న వంతెన మీదుగా రాకపోకలు కొనసాగించడంతో ఈ వంతెన ఏ క్షణాన కుప్పకూలుతుందోనని, కుప్పకూలితే జరిగే పరిణామాలను దృష్టిలో ఉంచుకుని రైతులు ఆందోళన చెందుతున్నారు. అవనిగడ్డ మండలం తుంగలవారిపాలెం నుండి అక్రమ ఇసుక రాత్రి సమయాల్లో యదేచ్ఛగా కొనసాగుతుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో ఇసుక, బుసక మాఫియా కొంత రెస్ట్ తీసుకున్నప్పటికీ తరువాత తరువాత రెచ్చిపోతున్నారు. గత 10 రోజుల నుండి అధికారుల బదిలీల్లో ఉండటంతో ఇసుక మాఫియా రెచ్చిపోతుంది. శాసనసభ్యునిగా ఎన్నికైన మండలి బుద్ధప్రసాద్ నియోజకవర్గంలో ఏ విధమైన మట్టి మాఫియా కానీ, మందు బెల్ట్ షాపులు కానీ అక్రమ రేషన్ బియ్యం, పేకాట వంటి జూదాలు కానీ నిర్వహిస్తే అధికారులు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చెబుతున్నప్పటికి ఆచరణలో మాత్రం అది కొనసాగడం లేదు. రానున్న కాలంలో ఏ విధమైన చర్యలను మండలి బుద్ధప్రసాద్ తీసుకుని మాఫియాని అరికడతారో లేదో వేచి చూడాలి.

## పాడి రైతుకు విజయ డైరీ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-నందిగామ రూరల్ :- పాడి రైతుల అభ్యున్నతికి విజయడైరీ కృషి చేస్తుందని మేనేజర్ యశ్వంత్ అన్నారు. మంగళవారం నంది గామ మండలం కేతవీరుని పాడులో గ్రామానికి చెందిన విజయపాడి రైతు అనంత రామకృష్ణ కుటుంబానికి విజయడైరీ తరపున జిల్లా డైరెక్టర్ నెలకుదుటి నాగేశ్వ రావుతో కలిసి రూ.50 వేల ఆర్థిక సాయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పోపూరి శ్రీనివాసరావు,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మొవ్వ సబ్-రిజిస్ట్రార్ పెడన కార్యాలయానికి బదిలీ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ సబ్ రిజిస్ట్రార్గా పనిచేస్తున్న ఎల్ .వెంకటేశ్వర్లు కృష్ణా జిల్లాలోని పెడన కార్యాలయానికి బదిలీ అయ్యారు. సాధారణ బదిలీలలో భాగంగా నిర్వహించిన కౌన్సిలింగ్ ప్రక్రియలోఈయనతోపాటు సిబ్బంది బదిలీ అయినట్లు సమాచారం. మొవ్వ సబ్రిజిస్ట్రార్గా ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడ స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్లో ఆడిట్ విభాగం లో విధులు నిర్వహిస్తున్న అంబటి సత్యనారాయణ రానున్నారని సమాచారం!!

## మొవ్వ ఎంపీడీఓ సుధా ప్రవీణ్. కోడూరుకు బదిలీ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ ఎంపీడీఓగా ఉన్న జి.సుధాప్రవీణ్ అవనిగడ్డ నియోజకవర్గంలోని కోడూరు మండలానికి బదిలీ అయ్యారు. ఈ మేరకు ఉన్నతాధికారుల దగ్గర నుంచి బదిలీ ఉత్తర్వులు మండల పరిషత్ కార్యాలయానికి చేరాయి. ఈవిడాది ఏప్రిల్ నెలలో జరిగిన ఎన్నికల సందర్భంగా మొవ్వ నుంచిఏలూరు జిల్లాబుట్టాయి గూడెం మండలానికి బదిలీ అయ్యారు. ఎన్నికల అనంతరం ఆగస్టు 14న తిరిగి మొవ్వ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల భాగంగా బదిలీ అయిన ఈయనస్థానంలో ఉయ్యూరు ఎంపిడిఓగా కొనసాగుతున్న విమాదేవి మొవ్వకు బదిలీ అయ్యారు. కాగా ఈయన బాపట్లలో మూడు రోజులు పాటు జరిగే శిక్షణ తరగతులలో హాజరైనారు.

## కృష్ణాజిల్లా రచయితల 16వ మహాసభలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : ప్రకృతి వైపరీత్యాలు, పర్యావరణ పరిరక్షణ రచయితల పాత్ర అనే అంశంపై కృష్ణాజిల్లా అవనిగడ్డ గాంధీక్షేత్రంలో కృష్ణాజిల్లా రచయితల 16వ మహాసభలు సెప్టెంబర్ 29న జరుగుతున్నాయని అధ్యక్ష కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు, జివి పూర్ణచందు లు తెలిపారు. జలవిపత్తులతో రాష్ట్రం కకావికలం అయిన నేపథ్యంలో రచయితల పాత్రపై దృష్టి పెడుతున్నాయని సదస్సులలో జలవనరుల నిపుణులు, సాహితీ వేత్తలు టి సోబనాద్రి, అక్కినేని భవాని ప్రసాద్, అంగత వరప్రసాద్, సరికొండ నరసింహారావు సాహితీ వేత్తలు పాల్గొంటున్నారు. ఆచార్య అప్పాజోశ్యుల సత్యనారాయణ, మండలి వెంకట కృష్ణారావు పురస్కారాన్ని బండ్ల మాధవరావుకు, ఆలూరి బైరాగి కవితా పురస్కారాన్ని పెనుగొండ లక్ష్మీనారాయణకు, గుత్తికొండ సుబ్బారావు పురస్కారాన్ని రావులపాటి సీతారామ్, మారుతీ పౌరోహితములకు, పోలవరపు కోటేశ్వరరావు పురస్కారాన్ని కెఎస్వి రమణమ్మకు, ముక్కామాల నాగభూషణం పాత్రికేయ పురస్కారాన్ని స్వాతి శ్రీపాదకు , వేముల పల్లి కేసవరావు అందచేస్తున్నారు. నగ్నముని విహారి, మండలి బుద్ధప్రసాద్, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ ప్రభుదులు పాల్గొంటున్నారని మరిన్ని వివరాలకు 9440172642 కానీ 9440107697 గానీ ఫోన్ చేసి తెలుసుకోవాలన్నారు.

## స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 దార్శనిక పత్రంపై బాగస్వాములవ్వాలి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి మంగళవారం ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 దార్శనిక పత్రం (విజనరీ డాక్యుమెంట్) తయారీలో ప్రజలను భాగస్వాములు చేయడంపై సమీక్షించారు. ఈ డాక్యుమెంట్ తయారీపై ప్రజలు తమ సలహాలు, సూచనలు, అభిప్రాయాలు తెలియజేసి రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 లక్ష్యంలో భాగంగా దార్శనిక పత్రం తయారీలో ప్రజలనీ భాగస్వాములు చేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికోసం ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలో ప్రజల అభిప్రాయాలు తెలిపే విధంగా ప్రభుత్వం ఒక ప్రత్యేక క్యూఆర్ కోడ్ రూపొందించిందన్నారు. సమాచారం క్యూఆర్ కోడ్ను జిల్లాలోని సచివాలయాల్లో అందుబాటులో ఉంచాలని, వారిద్వారా ప్రజలకు అవగాహన కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కాన్ఫరెన్స్లో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి గణేష్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## లోకో రన్నింగ్ స్టాఫ్ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : లోకో రన్నింగ్ ఉద్యోగుల దీర్ఘకాలకంగా ఉన్న అనేక సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజనల్ అధ్యక్షులు ఎం.వెంకటేషన్ సెక్రటరీ కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం డివిజనల్ కార్యాలయం వద్ద లోకో రన్నింగ్ సిబ్బంది ధర్నా నిర్వహించారు. అనంతరం డిఆర్ఎం కు వినతి పత్రం అందజేశారు. ధర్నా నుద్దేశించి మాట్లాడుతూ భారతీయ రైల్వేల్లో అందరి కార్మికులకు ఇచ్చినట్టుగా రన్నింగ్ సిబ్బందికి కూడా (16+30) వారాంతపు విశ్రాంతిని ఇవ్వాలన్నారు. రాత్రి డ్యూటీలను వరుసగా రెండు రాత్రులకు పరిమితం చేయాలి,హెడ్ క్వార్టర్ నుంచి బయలుదేరిన రన్నింగ్ స్టాఫ్ను 48 గంటల లోపలనే తిరిగి తీసుకొని రావాలన్నారు. రన్నింగ్ స్టాఫ్ తమ సామాజిక జీవితాన్ని కోల్పోయి వారాంతపు విశ్రాంతి లేకుండా పనిలో భద్రత కరువై డ్యూటీలు చేస్తున్నారన్నారు. తమ సమస్యలను తక్షణం పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని లేకుంటే ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు.ఈ ధర్నాలో జి.వెంకటేశ్వర్లు, వైఎన్.బాబు, రవిరాజ, నరసింహులు, పాల్గొన్నారు.

## తాగునీటికి ప్రాధాన్యత : ఎంపీపీ

విశాలాంధ్ర-కృత్తివెన్ను : గ్రామాలలో రక్షిత మంచినీరు సరఫరా చేసేందుకు స్థానిక అధికారులు, సర్పంచులు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాదు సూచించారు. మంగళవారం మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్తు ప్రాంగణానికి ఆనుకుని రూ.12 లక్షలతో నిర్మించిన వ్యాపార భవనాన్ని ప్రారంభించారు. సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ వర్షాకాలం సమయంలో గ్రామాలలో త్రాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు సూచించారు. ప్రస్తుతం వాతావరణం లో జరుగుతున్న మార్పులు కారణంగా ప్రజలకు వైరల్ ఫీవర్స్ ఎక్కువగా వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు మైలా రత్నకుమారి, తాహసిల్దార్ కేజీఎన్ నాగమల్లేశ్వరరావు, ఎంపీడీవో, అధికారులు సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## దోష నివారణార్థం పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : తెలిసి తెలియక జరిగే దోష నివారణకు, శుద్ధీకరణ కాబడి దైవిక శక్తి ఉద్దీపనకు క్రమం తప్పకుండా ప్రతి దేవాలయాలలో పవిత్రోత్సవాలు నిర్వహించబడతాయని దానివల్ల భక్తులకు సకల శుభాలు కలిగి భగవత్ కృపకు పాత్రులమవుతామని పూర్ణానందంపేట శ్రీ కోదండరామ దాసాంజనేయస్వామి వార్ల దేవస్థానం ట్రస్టీ కన్వీనర్, ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వేముల హజరత్తయ్య గుప్తా తెలిపారు. శ్రీ కోదండ రామ దాసాంజనేయస్వామి వారి దేవస్థానంలో గత మూడు రోజులుగా జరుగుతున్న దివ్య పవిత్రోత్సవాలు ముగిసాయి.

## రైతుల కోసం పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-పీ కొండూరు : మండలంలోని వల్లంపట్ల గ్రామంలో రైతుల కోసం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా వనరుల డిప్యూటీ డైరెక్టర్ టీ. మాధవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో టీ. మధవిలత మాట్లాడుతూ రైతులు ఎప్పటి కప్పుడు భూసార పరీక్షలు ను అనుసరించి ఎరువులను వాడాలి అనీ కాంప్లెక్స్ ఎరువులు వడకడం తగ్గించి వదలాని ఆమె రైతులకు సూచించారు. అదే విధంగా యూరియా పోటాష్ ఎరువులను దశలవారీగా రైతులు వడటం ద్వారా పంటలో రోగ నిరోధక శక్తి పెరిగి అధిక దిగుబడులు పెరిగే అవకాశం ఉందని ఆమె అన్నారు. అలానే వరి లో వచ్చే సుడి దోమ నివరణ కు వేపనూనె లో పైమెట్రో జెన్ 50%ఇ. సి నీ వాడలని అలానే పంట చివరి దశలో ఎరువులు 15కిలోలు పోటాష్ వేయాలని ఆమె రైతులకు సూచించారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ శాఖ ఎడి జీ.కేనడి మాట్లాడుతూ రైతులు కలుపు నివారణకు కలుపు మందు ఎక్కువగా వాడటం వల్ల భూమిలో సారం మొత్తం పోతుందని కాబట్టి తక్కువ మొత్తంలో కలుపు మందు వాడాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేష్, ల్యాబ్ ఎ. ఒ. వెంకటేశ్వర రావు పసు వైద్యా అధికారి భారత్ ఉద్యాన సహయకులు శరత్ రంగబాబు ఉద్యాన శాఖ అధికారి బి నరేంద్ర కుమార్ రైతులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

విశాలాంధ్ర-కూచిపూడి : వరి సాగులో మితిమీరిన ఎరువులు పురుగు మందులు వాడకుండా అధికారుల సూచనలను బట్టి మందులను వినియోగించి సంపూర్ణ ఆరోగ్యవంతమైన ఉత్పత్తులను దిగుబడి చేసుకోవాలని మొవ్వ సబ్ డివిజన్.సహాయ సంచాలకులు సూరపునేని శ్యామల సూచించారు. మొవ్వ మండలం పెదసనగల్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం తొలిసారిగా నిర్వహించిన"పొలం పిలుస్తోంది" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై రైతులకు పలు సూచనలు ఇచ్చారు. వరిలో చీడ,పీడ యాజమాన్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ బి. నవీన్, మండల వ్యవసాయ అధికారి కంచర్ల శివప్రసాద్. జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ బి సుధాకర్, మొవ్వ ఏ.ఎం.సి. సూపర్వైజర్ జె శ్రీనివాసరావులు వి. ఏ. ఏ. కె రాజేష్, రైతులు పాల్గొన్నారు.

## విద్య, వైద్య, తాగునీటి సమస్యలపై దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర-బంటుమిల్లి :- విద్య, వైద్య, తాగునీటి సమస్యలపై అదికారులు ప్రత్యేక దృష్టి సారించి సమస్య పరిష్కారానికి కృషిచేయాలని బంటుమిల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు వెలివెల తారా శశి జ్యోష్ణకృష్ణ (చినబాబు) అన్నారు. బంటుమిల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు ప్రజాపరిషత్ అధ్యక్షులు వెలివెల తారా శశి జ్యోష్ణకృష్ణ( చినబాబు ) అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో మండలస్థాయి అధికారులు వారివారి శాఖల పరంగా నివేదికను వినిపించారు .భారీ వర్షాలకు నీటమునిగిన పొలాలకు ప్రభుత్వం నుండి రైతులకు నష్టపరిహారం ఎప్పుడిస్తారని ,గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించాలనే ఉద్దేశంతో టివి లను ఏర్పాటు చేసి డిజిటల్ క్లాసులు ఏర్పాటుచేసినప్పటికీ కొన్ని పాఠశాలల్లో డిజిటల్ క్లాసులు జరగడంలేదని ,పాఠశాలల్లో

## ఆధునిక సేద్యం దిశగా 'పొలం పిలుస్తోంది'కి శ్రీకారం

**విశాలాంధ్ర-రెంటచింతల:** అన్నదాతకు అండగా నిలబడి వ్యవసాయాన్ని లాభసాటి చేయాలనే ఉద్దేశంతో ఎన్డీఏ ప్రభుత్వం సంకల్పించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమానికి మంగళవారం రెంటచింతలలో మండల వ్యవసాయశాఖ శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి బోయపాటి బ్రహ్మారెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం పోస్టర్‌ను పంట చేలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 'పొలం పిలుస్తోంది' కార్యక్రమ నిర్వహణకు కార్యాచరణ ప్రణాళికతో వ్యవసాయ, అను బంధ శాఖల అధికారులు, సిబ్బంది, శాస్త్రవేత్తలు పొలం బాట పట్టి రైతులతో మమేకమై సాంకేతిక సేవలందిస్తామ న్నారు. రైతులకు ఆధునిక, వ్యవసాయ, సాంకేతిక సమాచా రాన్ని, పరిజ్ఞానాన్ని చేరువ చేయటానికి 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. కార్యక్రమం లో స్థానిక ప్రజాప్రతినిధులు గొంటు సుమంత్ రెడ్డి, బోడ పాటి రామకృష్ణ, సిద్దయ్య పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఎల్‌హెచ్‌ఎంఎస్ సౌకర్యం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: ఎస్పీ

**విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ :** ఎల్‌హెచ్‌ఎం ఎస్(లాక్డ్ హౌస్ మోనటరింగ్ సిస్టం) సౌకర్యాన్ని జిల్లా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ప్రజల ఆస్తులకు రక్షణ కవచంలా ఇది నిలుస్తుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా కార్పొరేషన్లు, మున్సిపల్ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఉచితంగా ఎల్‌హెచ్‌ఎంఎస్ మొబైల్ యాప్ సేవలు అందుబాటులో ఉంటాయన్న ఎస్పీ చెప్పారు. ప్రజలు తమ అవసరాల నిమిత్తం బయట ప్రాంతాలకు వెళ్ళే సమయాల్లో తమ ఇండ్లలో ఎటువంటి దొంగతనాలు జరగకుండా ఉండేందుకు ఎల్‌హెచ్‌ఎంఎస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి : కమిషనర్

**విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ :** ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు తమ పరిధిలోని ప్రాంతాల్లో ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. స్థానిక నగర కాలనీ, రామిరెడ్డి తోట, ఓల్డ్ క్లబ్ రోడ్ తదితర ప్రాంతాల్లో మంగళవారం కమిషనర్ పర్యటించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలను సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తొలుత నగర కాలనీలోని అనేక వీధులను పరిశీలించి, వర్షాలకు నీరు నిల్వకుండా ఇంజినీరింగ్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. సదరు ప్రాంతంలో మెయిన్ రోడ్‌కి చాలా లోతట్టుగా ఉన్నందున లెవల్స్ సేకరించాలన్నారు. అనంతరం రామిరెడ్డి తోట మొదటి లైన్‌ని పరిశీలించి, వర్షం వలన డ్రైన్‌లోకి వెళ్లాల్సిన నీరు వెళ్లకుండా రోడ్ల మీదకు రావడం, బురద ఉండడం గమనించి సంబంధిత ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్ల మీద ఉన్న బురదను దగ్గర ఉండి కార్మికులతో శుభ్రం చేయించారు. ప్రజలు స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉండే అధికారులు, కార్యదర్శులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నీరు నిల్వ ఉండకుండా, శాశ్వత పరిష్కార మార్గాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను, డ్రైన్ల మీద ఉన్న ఆక్రమణలను తొలగిం చాలని పట్టణ ప్రణాళికాధికారులను ఆదేశించారు. ఓల్డ్ క్లబ్‌రోడ్‌లో డ్రైన్ల మీద ఉన్న ఆక్రమణలను తొలగించామని, రోడ్ మీద పడిన వర్షం నీరు నేరుగా డ్రైన్‌లోకి వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. పర్యటనలో కార్పొరేటర్ ఎం.శ్రీవల్లి, సిటీ ప్లానర్ రాంబాబు, ఈఈ సుందరరామిరెడ్డి, ఏడిహెచ్ రామారావు, ఏసీపీ అజయ్ కుమార్, ఎంహెచ్ఓ లు రామారావు, ఆనంద కుమార్, ఎస్ఎస్ ఆయుబ్ ఖాన్, డీఈఈ రాము తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత : ఎమ్మెల్యే జీవీ

**విశాలాంధ్ర-శావల్యాపురం :** సీఎం చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని, ప్రజాప్రయోజనాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని వేల్పూరు గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ అరుణ్ బాబు, ఆర్డీఓ సరోజిని, టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, కూటమి పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ఆంజనేయులు ఇంటింటికి తిరిగి కూటమి తొలి వంద రోజుల పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులు, అమలుచేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి గోడప్రతులను అంటించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు. అనంతరం కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు వ్యవస్థల పటిష్టతకు చర్యలు చేపడుతూనే అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. కలియుగ దైవాన్ని మోసం చేసేవారు ఎవరైనా కాలగర్భంలో కలిసి పోవడం ఖాయమని, ఇప్పటికే దేవుడు, ప్రజలు వారిని శిక్షించారని, ఇప్పటికైనా వారి బుద్ధి మారకపోతే మట్టిగొట్టుకుపోవడం ఖాయమన్నారు. తాను ఎప్పుడూ నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటానని, వారికి సేవకుడిలా పనిచేస్తానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే పోషకాహార ప్రదర్శనను సందర్శించి, పలువురు గర్భిణులకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. 160 మంది డ్వాక్రా గ్రూపు సభ్యులకు రూ.2.55 కోట్ల చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌డీఓ వెంకటరెడ్డి, తహశీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ శీతారామయ్య, జడ్పీటీసీ పారా హైమావతి, జనసేన నాయకులు నిశ్శంకరావు శ్రీనివాసరావు, నాగశ్రీను, అడపాల అనిల్, మండల పార్టీ అధ్యక్షులు గుంటూరు సాంబశివరావు, టీడీపీ నాయకులు బొల్లా పేరయ్య, సాదినేని కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ సంక్షేమ పథకాల పునరుద్ధరణపై హర్షం

**విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ :** మైనారిటీ వర్గాలకు అందించే సంక్షేమ పథకాలను పునర్ వ్యవస్థీకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయంపై నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ జమీల్ అహ్మద్ బేగ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. హజ్ యాత్రకు వెళ్ళే వారికి రూ.లక్ష సాయం, ఇమామ్‌లు, మౌజన్‌లకు గౌరవ వేతనం కింద నెలకు రూ.10 వేలు, రూ.5 వేలు త్వరలో ఇస్తామని ప్రకటించడం హర్షణీయమన్నారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెడుతున్న వక్ఫ్‌బోర్డు బిల్లుపై ముస్లింలకు న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించాలని కోరారు.

## ఎస్సీ వర్గీకరణతో రాజ్యాంగానికి తూట్లు : గోళ్ల

**విశాలాంధ్ర-చిలకలూరిపేట :** ఎస్సీ వర్గీకరణ చేయడం, క్రిమీలేయర్ అంశం అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడవడమేనని మాలమ హానాడు జాతీయ అధ్యక్షుడు గోళ్ల అరుణ్ కుమార్ విమర్శించారు. మాలమహానాడు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం పట్టణంలోని బీఆర్ అంబేద్కర్ హాలులో మంగళవారం నిర్వహించారు. ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై వచ్చిన తీర్పును తాము వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు ఏ మాత్రం సరికాదన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా మాలలు ఏకమై పనిచేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఏపీలో వర్గీకరణ జిల్లాల వారీగా చేస్తానన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో రాజధాని ప్రాంతంలో మాలల మహాగర్జన సభ ద్వారా సత్తా చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గోదా జాన్పాల్, యడ్ల సురేష్ గోదా బాల జాన్ ముత్తయ్య, కొప్పుల బాబురావు, కులకటి ఏసోబు, గోగులమూడి నాగార్జున, బత్తుల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# కాలేయ మార్పిడి శస్త్రచికిత్స విజయవంతం

**విశాలాంధ్ర-తాడేపల్లి :** హెపాటోబ్లాస్టోమాతో బాధపడుతున్న నాలుగేళ్ల బాలుడికి విజయవంతంగా లివింగ్ డోనర్ లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్(ఎల్‌డీఎల్‌టీ) నిర్వహించినట్లు మణిపాల్ హాస్పిటల్ సౌత్ ఏషియన్ లివర్ ఇనిస్టిట్యూట్ ప్రకటించాయి. డాక్టర్ ప్రదీప్ థామస్ చెరియన్ నేతృత్వంలోని బృందం చేసిన ఈ సంక్లిష్ట శస్త్రచికిత్సతో పిల్లల సంరక్షణను అందిం చడంలో ఆసు పత్రి నిబద్ధతలో ఒక ముఖ్యమైన మైలురా యిని సాధిం చిందని మణిపాల్ హాస్పిటల్ క్లస్టర్ డైరెక్టర్ డాక్టర్ కంటేపూడి సుధాకర్ అన్నారు. మంగళవారం తాడేపల్లి మణిపాల్ హాస్పిటల్‌లో విలేకరుల సమావేశం నిర్వహిం చారు. డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ నాలుగేళ్ల బాలుడు శ్రావణ్ కుమార్ తల్లిదండ్రులు బొమ్మరిల్లు చంద్రమౌళి, గౌరీల కుటుంబం చాలా పేద కుటుం బమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సీఎం నారా చంద్రబాబు నాయుడు మంగళగిరి ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేష్, వారి కుటుంబం, బాలుడు శ్రావణ్ కుమార్ పట్ల ప్రత్యేక చొరవ తీసుకొని బాబుకి సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందించడం జరిగిందని, రూ.10 లక్షలు మణిపాల్ ఫౌండేషన్ తరపున వారికి ఆర్థిక సహాయం అందించి బాబుకి కాలేయ మార్పిడి శస్త్రచికిత్స చేయడం జరి గిందని తెలిపారు. కాలేయ మార్పిడి శస్త్రచికిత్స జరిగిన ఆరు రోజుల్లో డిశ్చార్జ్ అవడం చాలా గొప్ప విషయమని అన్నారు. డాక్టర్ ప్రదీప్ థామస్ చెరియన్

మాట్లాడుతూ పొత్తికడుపు నొప్పి వాపు లక్షణాలతో బాధపడుతూ నాలుగు సంవత్సరాల బాలుడు మణిపాల్ హాస్పిటల్‌లో చేర్పించడం జరిగిందని, ఆ బాలుడికి పరీక్షలు నిర్వహించగా కాలేయంలో కుడి లోబ్‌లో తక్కువ స్థాయి జీవక్రియ పరంగా గాయం ఉన్నట్లు గుర్తించామని హిస్టోపాథలాజికల్ పరీక్ష ద్వారా హైపోటో బ్లాస్టిమా సమస్య ఉందని గుర్తించడం జరిగిందని అన్నారు. ఇది పిల్లల్లో కాలేయ క్యాన్సర్ అరుదైన రూపమని, ఆ బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నందున లివింగ్ డోనర్ లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ తప్పనిసరి అని నిర్ధారించామని అన్నారు. వెంటనే శస్త్రచికిత్స బృందం కాలేయ మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. డాక్టర్ ఉత్తమ్ శర్మ, మణిపాల్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలుడు తండ్రి చంద్రమౌళి మాట్లాడుతూ తమ కుమారుడు శ్రావణ్ కుమార్ ఆపరేషన్ విషయంలో సహాయం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, మణిపాల్ హాస్పిటల్ వైద్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.


muthoot HOUSING FINANCE

**ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

**రిజిస్టర్ ఆఫీస్ :** టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, **కార్పొరేట్ ఆఫీస్ :** 12/ఎ 01, 13వ అంతస్తు, పరిటీ క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, ఇ-మెయిల్ ఐడి: authorised.officer@muthoot.com

**డిమాండ్ నోటీసు**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) కింద**

ఇందుమూలంగా ఈ కింద పేర్కొనబడిన రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా... సంబంధిత నోటీసులు జారీ చేసిన వ తేదీ నుంచి 60 రోజుల్లోగా తాజా పర్చిన వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులతో పాటు కంపెనీకి బకాయి పడ్డ మొత్తాలను చెల్లించవలసిందిగా ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఎంహెచ్ఎఫ్‌సిఎల్") అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువుకునే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది. మీకు ప్రత్యామ్నాయ సర్వీసుగా నోటీసు యొక్క ఈ ప్రచురణ. రుణం తిరిగి చెల్లించేందుకు ఎంహెచ్ఎఫ్‌సిఎల్‌కు రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)ల ద్వారా ఈ కింద పేర్కొన్న ఆస్తి(లు) హామీగా పెట్టబడినవి.

| వ. సం. | రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ హామీదారు పేరు/రుణ ఖాతా సంఖ్య | ఎన్‌పీఏ తేదీ | డిమాండ్ నోటీసు తేదీ | బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా సంఖ్య MHFLPROCHI000005007888 1. గాదె లక్ష్మీనారాయణ, 2. గాదె రజని | 29-ఆగస్టు-2024 | 21-సెప్టెంబరు 2024 | 13-సెప్టెంబరు-2024 నాటికి **రూ.11,04,299.00/-** (పదకొండు లక్షల నాలుగువేల రెండువందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే) |
| | **హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు:** బాపట్ల జిల్లా, మంతెనవారి పాలెం సబ్-జిల్లా, నాగారం మండలం, ఎడుపల్లి గ్రామ పంచాయతీ, ఎడుపల్లి గ్రామం, డి.నం.241-12, డోర్ నం.1-66, అసెస్‌మెంట్ నం.166, ఆర్‌సిసి పైకప్పుతో నిర్మించిన భవనంతో పాటు 243.14 చదరపు గజాల విస్తీర్ణపు స్థలం యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: పంచాయతీ సి.సి. రోడ్డు-40.6 అ॥లు, దక్షిణం: చింతల నాగేశ్వరరావు స్థలం-54అ॥లు. పడమర: విప్పరాల ఆదాం యొక్క స్థలం-40 అ॥లు, ఉత్తరం: గాదె లక్ష్మీనారాయణ మిగిలిన స్థలం-54.6 అ॥లు. | | | |
| 2 | రుణ ఖాతా సంఖ్య MHFLREFGUN000005006079 1. షేక్ జాన్‌సైదా 2. షేక్ ఖాదర్ బీ | 29-ఆగస్టు-2024 | 20-సెప్టెంబరు 2024 | 13-సెప్టెంబరు-2024 నాటికి **రూ.11,24,850.00/-** (పదకొండు లక్షల ఇరవై నాలుగువేల ఎనిమిది వందల యాభై రూపాయలు మాత్రమే) |
| | **హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు:** గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, క్రోసూరు సబ్-జిల్లా, అచ్చంపేట మండలం, అచ్చంపేట గ్రామ పంచాయతీ, చామ్రు గ్రామం, సర్వే డి.నెం.324/2, డోర్ నం.: 11-70, ప్లాట్ నం.:12 (దక్షిణం పక్క భాగం), విస్తీర్ణం: 204 చదరపు గజాల ఖాళీ స్థలం నుండి 79-44 చదరపు గజాల విస్తీర్ణపు స్థలం. హద్దులు: ఉత్తరం: షేక్ వేల్పూరి దస్తగిరి స్థలం-55 అ॥లు, దక్షిణం: షేక్ నన్నీబీ ప్లాట్ నం.13 స్థలం-55 అ॥లు, తూర్పు: మట్టుపల్లి సునీత ప్లాట్ నం.7 స్థలం-13 అ॥లు, పడమర: 18 అ॥ల వెడల్పు రోడ్డు-13 అ॥లు. | | | |

పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీత, సహ-రుణగ్రహీత(లు) & హామీదారు(లు) ఎంహెచ్ఎఫ్‌సిఎల్‌కు బకాయి చెల్లించడంలో విఫలమైనట్లయితే పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తిని స్వాధీనం చేసుకునే హక్కు ఎంహెచ్ఎఫ్‌సిఎల్ కలిగియున్నది. మొత్తంగా రుణగ్రహీతల నష్టాలు, ఖర్చు మరియు బాధ్యతలపై చట్ట ప్రకారం కంపెనీకి అందుబాటులో ఉన్న అటువంటి ఇతర చర్యలను తీసుకోబడతాయి. ఎంహెచ్ఎఫ్‌సిఎల్ ముందస్తు అంగీకారం లేకుండా పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తి(లు)ని విక్రయం, లీజు ద్వారా లేదా మరో విధంగా బదలాయించడం నుంచి సర్ఫేసీ చట్టం సెక్షన్ (13) లోని నిబంధనల కింద రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), & హామీదారు(లు)లను నిషేధించడమైనది.

**ప్రదేశం: గుంటూరు, తేదీ: 25, సెప్టెంబరు, 2024** సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

## పౌష్టికాహార- మాసోత్సవాలు

విశాలాంధ్ర-వినుకొండ : పౌష్టికాహార- మాసోత్సవాలు వినుకొండ ఏ సెక్టార్ పరిధిలోని అంగనవాడీ కేంద్రం, పోలేరమ్మ గుడి బజార్ నందు సీడీపీవో ఎం అనురాధ ఆధ్వర్యంలో మంగళవారం పౌష్టికాహార మహోత్సవాల ఘనంగా నిర్వహించారు. ఈ సభ అనంతరం పట్టణములో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వినుకొండ మండలం ఎంపీడీవో కే. సుందర్ రెడ్డి, సూపర్వైజర్ జి. శేష కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో గర్భిణులు తీసుకోవలసిన జాగ్రత్తలు ఆకుకూ రలు, చిరుధాన్యాలు, మునగాకు ముఖ్యంగా అంగనవాడీ వారు అందజేసే పౌష్టిక ఆహారాలను తల్లి బిడ్డ వాడాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు ఎస్. మరియమ్మ, ఎస్ కె .అబిదా బేగం, సిహెచ్. సూచరిత, సిహెచ్. షహనాజ్ బేగం, పి. ఫిర్యాదు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## పారిశుధ్య పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర- మంగళగిరి : స్వచ్ఛతా హి సేవా-2024లో భాగంగా మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం జరుగు తున్నాయి. మంగళవారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ రూరల్ పరిధిలో ఆత్మకూరు గ్రామంలో మెయిన్‌రోడ్డు నుంచి పారిశుధ్య, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్వీపింగ్‌మెషిన్‌తో రోడ్లను శు భ్రపరచడం, గడ్డి కోత వంటి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇప్పటం గ్రామ పరిధిలో గల వడ్డెరపాలెంలో అధిక మొత్తంలో ఉన్న డంపింగ్ యార్డును పూర్తిగా చెత్తను ఎత్తి వేసి బ్లీచింగ్ జల్లించటం జరిగింది. అదేవిధంగా కాలువలు, కలుపు మొక్కలు పరిశుభ్రం చేసే కార్యక్రమం చేపట్టారు. అక్టోబర్ రెండో తేదీ వరకు నగరపాల క సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్ర మాలు నిర్వహించనున్నట్లు కమిషనర్ అల్లిమ్ భాషా తెలిపారు.

## మరోసారి విచారణకు హాజరైన వైసీపీ నేతలు



విశాలాంధ్ర-మంగళగిరి : టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో మరోసారి వైసీపీ నేతలు దేవినేని అవినాష్, తలశిల రఘురామ్‌ను మంగళగిరి రూరల్ పోలీసులు విచారణకు పిలిపించారు. మంగళవారం మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌కు వైసీపీ నేతలు దేవినేని అవినాష్, తలశిల రఘురామ్ పోలీస్ విచారణకు హాజరయ్యారు. అడిషనల్ ఎస్పీ కె.శ్రీనివాసరావు పర్యవేక్షణలో దాదాపుగా రెండు గంటల పాటు విచారించినట్లు విచారణ అధికారి, మంగళగిరి రూరల్ సీఐ వై.శ్రీనివాసరావు తెలిపారు. విచారణ అనంతరం విచారణ అధికారి మీడియాతో మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ ఇచ్చిన ఆదేశాల మేరకు దేవినేని అవినాష్, తలశిల రఘురామ్‌ని విచారణ చేశామని, అవినాష్, రఘురాం విచారణకు సహకరించడం లేదని అన్నారు. ఈ కేసులో దేవినేని అవినాష్ అనుచరులను 28 మందిని విచారించామని, అనుచరులు చెప్పిన సమాచారానికి దేవినేని అవినాష్ చెప్పిన సమాధానానికి అసలు సంబంధం లేదని సీఐ తెలిపారు. ఎలాంటి సమాచారం అడిగినా తమకు తెలియదని సమాధానం చెబుతున్నారన్నారు. ఆ సమయంలో ఉపయోగించిన మొబైల్ ఫోన్లు అడిగితే తమ వద్ద లేవని, ఇప్పుడు తాము ఉపయోగించడం లేదని చెబుతు న్నారన్నారు. అవసరమైతే మళ్లీ విచారణకు రావాల్సి ఉంటుం దని వారికి చెప్పినట్లు విచారణ అధికారి తెలిపారు. వారి స్టేట్‌మెంట్‌ని రికార్డ్ చేశా మని, కోర్టుకి అందజేస్తామని సీఐ తెలియజేశారు.బుధవారం విచారణకు హాజరుకావాలని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, న్యాయవాది బొగ్గు గవాస్కర్‌లకు నోటీసులు ఇచ్చినట్లు మంగళగిరి రూరల్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కారంపూడి : ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతుందని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ విశాలమైన ఆటస్థలం, పచ్చని చెట్లు, ఆహ్లాదకరమైన వాతావరణం, అర్హత కలిగిన ఉపాధ్యాయుల బోధన ఇటువంటి సౌకర్యాలు కలిగిన పాఠశాలలో విద్యార్థులకు క్రమశిక్షణ కలిగిన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. అనంతరం క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. పట్టణంలో ఫేమస్ బేకరిని ప్రారంభించారు. అదేవిధంగా ఒప్పిచర్ల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమం గురించి రైతులకు వివరించారు. అరక పట్టి పొలం దున్ని రైతులలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో బొల్లేడి శ్రీను, పంగులూరి అంజయ్య, పంగులూరి పుల్లయ్య, చప్పిడి రాము, మొదిన్‌సా, కర్నా సైదారావు, బాలునాయక్, వ్యాయామ ఉపాధ్యాయులు సువర్ణరాజు, శ్రీనివాసరావు, రత్తయ్య, ఏవో యలమందారెడ్డి పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రీడా పోటీలకు అశ్విని ఎంపిక

విశాలాంధ్ర - కారంపూడి : స్థానిక సెయింట్‌జాన్స్ పాఠశాలకు చెందిన విద్యార్థినీ అశ్విని జిల్లా స్థాయి ఖోఖో క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ అనిల్‌కుమార్ మంగళవారం తెలిపారు. స్థానిక జడ్పి పాఠశాలలో జరిగిన క్రీడా పోటీలలో అశ్విని ఎంపికైనట్లు తెలిపారు. క్రీడాకారిణిని పాఠశాల ప్రిన్సిపల్ బినోమి, వ్యాయామ ఉపాధ్యాయులు శివకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీస్తు చరిత్ర అత్యున్నతమైన కావ్యం

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : మహాకవి గుర్రం జాషువా రచనలో కెల్లా క్రీస్తు చరిత్ర కావ్యం అత్యున్నతమైనదని మాజీమంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ఏసీ కళాశాలలోని జేడీ శీలం సమావేశపు మందిరంలో జాషువా కళా పీఠం ఆధ్వర్యంలో 'క్రీస్తు చరిత్ర కావ్యం'పై సభ జరిగింది. ఈ సభకు ఏసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొమ్మలపాటి మోజెస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డొక్కా మాణిక్యవర ప్రసాద్ మాట్లాడుతూ ఏ ఇతిహాసం, పురాణాన్నైనా పద్యంగా మలచవచ్చును కానీ బైబిల్‌ను పద్య ప్రక్రియలోకి తీసుకురావడం సులభ సాధ్యంకాదని, అయితే బైబిల్‌ను కూడా పద్యంలోకి తీసుకొచ్చిన ఘనత జాషువాకే దక్కుతుందన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం క్రీస్తు చరిత్ర కావ్యానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు ఇచ్చి జాషువా కవిని సత్కరించిందన్నారు. ఆంధ్ర క్రైస్తవ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.మాథ్యూ భాస్కర్ మాట్లాడుతూ జాషువా కవి నిరుపేద కుటుంబంలో జన్మించి అత్యున్నత శిఖరాలను అధిరోహించాడన్నారు. జాషువా కవి క్రీస్తు చరిత్ర కావ్యంలో ఆసియా ఖండం ప్రాశ్యాస్యాన్ని వివరిస్తూ ఆసియా ఖండంలోనే అన్ని మతాలూ జన్మించాయన్నారు. అందుకే ఆసియా ఖండం ధన్యమైందని తెలిపారు. అందుకే కేంద్ర సాహిత్య అకాడమీ జ్యూరీ సభ్యులు జాషువా కవికి ఏకగ్రీవంగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు ఇచ్చారన్నారు. గుర్రం జాషువా స్మారక సమితి చైర్మన్ డాక్టర్ పెద్దేటి యోహాన్ మాట్లాడుతూ ఘంటసాల భగవద్గీత కంటే జాషువా విరచిత శిశువు పద్యాలను అద్భుతంగా ఆలపించారని తెలిపారు. ఏసీ కళాశాల రిటైర్డ్ లెక్చరర్ వై.శ్రీకాంత్ మాట్లాడుతూ ఎవరు సృష్టించని శిశువు, గిజిగాడు, కుక్క పాకీ పని వారిపై కూడా పద్యాలను రాశాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజేజేఎస్ కార్యదర్శి పరంగి సత్యరాజు, ప్రముఖ న్యాయవాది చందవోలు శోభారాణి, జర్నలిస్టు నలకుర్తి విల్సన్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కొణతం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## తిరుమల ప్రతిష్టను కించపరుస్తున్నారు : తులసిరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : తిరుమల లడ్డూ గురించి మాట్లాడుతున్న మూడు పార్టీలు తిరుమల ప్రతిష్టను కించపరుస్తున్నారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి, మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి అన్నారు. గుంటూరు రాజీవ్‌గాంధీ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వంద రోజుల పాలనను పూర్తి చేస్తున్న టీడీపీ ప్రభుత్వం తక్షణమే సూపర్ 6 పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు చిలకా విజయ్ కుమార్, మాజీ శాసనసభ్యులు లింగంశెట్టి ఈశ్వరరావు, ఏపీసీసీ జనరల్ సెక్రటరీ గద్దం పాల్ విజయ్ కుమార్, కొమ్మినేని సురేష్, రాచకొండ జాన్ బాబు, బొట్ల బ్రాహ్మయ్య, బిళ్ళా సునీల్, సుభాని, చార్లెస్ బన్నీ, జబీలుల్లా, వాల్మీకి శ్రీను, వెంకటేశ్వర్లు, బాలస్వామి, గోల్డ్ జానీ, నాగేశ్వరరావు, జీవన సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : వరదల వల్ల మంగళగిరి పట్టణంలోని కొండచరియలు విరిగిపడి నిరాశ్రయులైన బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పట్టణంలోని గండాలయపేట, కొత్తపేట, ద్వారకానగర్‌లో ఉపాధి కోల్పోయిన 47 కుటుంబాలకు 15 రోజుల పాటు పునరావాసం కల్పించి మంగళవారం 5వ సచివాలయం వద్ద నిత్యావసర సరుకులు అందజేశారు. ఒక్కొక్క కుటుంబానికి 30 కేజీల బియ్యం, 5 రకాల నిత్యావసర సరుకులను సచివాలయ సిబ్బందితో కలిసి టీడీపీ నాయ కులు అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు మాట్లాడుతూ నియోజకవర్గ వరద బాధితులకు మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారన్నారు. మంగళగిరి పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు వాకా మాధవరావు, గుంటూరు పార్లమెంటరీ సాధికార సమితి సభ్యుడు జొన్నాదుల బాలకృష్ణ, వార్డు సచివాలయ సభ్యులు పాల్గొన్నారు.

## జనసేన నాయకులు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-తాడేపల్లి : తిరుమలలో జరిగిన నెయ్యి కల్తీ వ్యవహారానికి ప్రాయశ్చిత్తంగా జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 11 రోజుల పాటు ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన సంగతి విధితమే. జనసేన పార్టీ మంగళగిరి ఇంచార్జి చిల్లపల్లి శ్రీనివాస్ ఆదేశాల మేరకు తాడేపల్లి పట్టణ నాయకులు అంబటి తిరు పతిరావు ఆధ్వర్యంలో మంగళ వారం తాడేపల్లి సీతానగరంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అడుసుమిల్లి శ్రీను, శెట్టి రామకృష్ణ, దినేష్, వెంకట్, దేవి, శివ జ్యోతి, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 'ఉచిత లివర్ ఫంక్షన్' టెస్ట్‌లకు విశేష స్పందన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : లివర్ సంబంధిత సమ స్యలతో బాధపడుతున్న వారికి గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డు గోరంట్ల భాష్యం రామసేతు క్యాంపస్ వెనుక ఉన్న శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్ నందు ఆ హాస్పటల్ చీఫ్ డాక్టర్ కొండా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వెయ్యి రూపాయల విలువ గల 'ఉచిత లివర్ ఫంక్షన్ టెస్ట్'లు మంగళవారం ఉదయం నిర్వ హించారు. ఈ సందర్భంగా లివర్ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న సుమారు 60 మందికి ఉచితంగా పరీక్షలు చేయించుకున్నారు. అలాగే పేషెంట్స్‌కు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. అనంతరం డాక్టర్ కొండా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో హెపటోమెగాలి, లివర్ గ్లిమ్సెస్, హెపటైటిస్-బి వంటి ప్రాణాంతక వ్యాధులను మొదట్లోనే గుర్తించి మందులు వాడినట్ల యితే ప్రాణాంతకం కాకుండా నివారించవచ్చని అన్నారు. శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేదిక్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కొట్ట క్కల్ ఆయుర్వేద వైద్యశాల (కేరళ)వారి అను బంధంతో మంచి నాణ్యమైన మందులతో కేరళ పంచకర్మ వైద్యంతో అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ భాను కాశ్యప్, డాక్టర్ ఐశ్వర్య, డాక్టర్ రాహుల్, మేనేజర్ మల్లేశ్వరి పాల్గొన్నారు.

# దోషులను కఠినంగా శిక్షించాలి : ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కలియుగ ప్రత్యక్ష దేవుడు తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డు కల్తీ ఘటనను నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా గోరంట్లలోని వెంకటేశ్వర స్వామి గుడిలో గుంటూరు జిల్లా జనసేన పార్టీ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షలకు సంఘీభావంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవి ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయం నుండి గోరంట్ల వరకు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 5 ఏళ్లలో వైసిపి చేసిన దుర్మార్గాలకు అంతే లేకుండా పోయింది. తక్కువ ధరకు దొరుకుందని ఎన్నో కోట్లమంది భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న తిరుమల వెంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని కల్తీ చేసిన విషయాన్ని ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు. మాజీ అడ్వొకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి "పంది కొవ్వు రూ.1200లు, నెయ్యి 300కు లభిస్తున్నది. అంత విలువ యిన పంది కొవ్వును ఎలా కలుపుతారు. రాగిలో ఎవరైనా బంగారం కలుపుతారా అంటూ మదమెక్కి మాట్లాడుతు న్నారన్నారు. సంక్షోభంలోనూ సంక్షేమం, అందిస్తూ ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుందని ఎమ్మెల్యే మాధవి తెలిపారు. మంగళవారం 36వ డివిజన్ స్తంభాలగరువు, గ్యాంగ్ కాలనీ నందు కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించి, ఎన్డీయే కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి గురించి ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. సింహాద్రి కనకాచారి, బందారు వెంకటేశ్వ రావు, మానుకొండ శివ ప్రసాద్, కసుకుర్తి హను మంతరావు, తావులాల్ నాయక్, సంజీవరావు కార్పొరేటర్లు బుజ్జి, కొమ్మినేని కోటేశ్వరరావు, మానం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

విశాలాంధ్ర-నూజెండ్ల : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు నిర్వహించినట్లు స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య తెలిపారు. మంగళవారం జంగాలపల్లి గ్రామ పంచాయతీలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఐటీసీ చర్చ్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాల లోని విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ వాడకం నిషేధం స్లోగన్స్ను విద్యార్థులచే పలికించారు. ప్రజల ప్రాణాలకు పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వాడకం నిషేధంలో ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. విద్యార్థులచే మానవహారం నిర్వహించి స్వచ్ఛతాహి సేవ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రోడ్ల పక్కన గల చెత్తను క్లాప్ మిత్రుల ద్వారా తొలగించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సందీప్ శాండిల్, డిజిటల్ అసిస్టెంట్ సుబ్బారెడ్డి, వీఆర్వో కరిముల్లా, ఉపాధ్యా యులు అజయ్ కుమార్, విజయలక్ష్మి, అనురాధ, నాగాంజనేయులు, ఐటీసీ సిబ్బంది ఏసోబు పాల్గొన్నారు.

## ఎంపీడీఓగా లక్ష్మీదేవి

విశాలాంధ్ర-పెదనందిపాడు : పెదనందిపాడు ఎంపీడీఓగా జి.లక్ష్మీదేవి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. లక్ష్మీదేవి ప్రకాశం జిల్లా సంతమాగులూరు ఎంపీడీఓగా బాధ్యతలు నిర్వహిస్తూ బదిలీపై పెదనందిపాడు వచ్చారు. ఆమెకు ఈఓఆర్డి సాయిలీల, కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి శు భాకాంక్షలు తెలియజేశారు.

## సెక్యూరిటీ గార్డులకు న్యాయం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు, టీడీపీ రాష్ట్ర నాయకులు మద్దిరాల జోసెఫ్ ఇమ్మానుయేల్(మ్యాని) ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ మేడిద బాబురావు, మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నమ్రత్ కుమార్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈదులమూడి మధుబాబు కమిషనర్కు పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. మ్యాని మాట్లాడుతూ గాంధీ పార్కులో గత సంవత్సరం సెప్టెంబర్ మాసంలో 14 మంది సెక్యూరిటీ గార్డ్స్ను ఔట్సోర్సింగ్ పద్ధతిపై నియమించుకోవడం జరిగిందని, వారికి నగరపాలక సంస్థ రూ.14,337లు ఒక్కొక్కరికి నెల జీతంగా నిర్ణయించిగా సంబంధిత ఏజెన్సీ వారికి నెలకి రూ.10 వేలు మాత్రమే చెల్లిస్తున్నారని అన్నారు. కార్మికులకు కల్పించవలసిన పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కూడా కల్పించడం లేదని తెలిపారు. వీరందరినీ ఆప్కోస్లో చేర్చి న్యాయం చేయాలని కోరారు. మేడిద బాబురావు మాట్లాడుతూ లేబర్ యాక్ట్ ప్రకారం వీరికి కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించే విధంగా ఔట్సోర్సింగ్ కార్పొరేషన్లో చేర్చే వరకు సిబిల్ ద్వారా జీతాలు చెల్లించి న్యాయం చేయాలని కోరారు. కమిషనర్ స్పందిస్తూ ఏజెన్సీ వారిని పిలిపించి వారితో మాట్లాడి సెక్యూరిటీ గార్డ్స్కు న్యాయం చేస్తానన్నారు. . ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, కిషోర్, గాంధీ పార్కు సెక్యూరిటీ గార్డ్స్ పాల్గొన్నారు.

## ముగిసిన నిఫా వారోత్సవాలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక హిందూ ఫార్మసీ కళాశాలలో వారం రోజులు పాటు జరిగిన మందులు కలిగించే దుష్ప్రభావాలుపై నిఫా వారోత్సవాలు ఘనంగా ముగిశాయని ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం పేర్కొన్నారు. ముగింపు కార్యక్రమానికి ఒంగోలులోని రిమ్స్ కళాశాల ఫార్మకాలజీ విభాగాధిపతి డాక్టర్ చంద్రకళ ముఖ్య అతిథిగా విచ్చేసి ఫార్మకోవిజిలెన్స్ ప్రాముఖ్యతను..దాని వలన కలిగే ఉపయోగాలను, ఔషధాల వలన కలిగే వివిధ దుష్ప్రభావాలను..నివేదిక సమర్పించే పద్ధతి.. పంపవలసిన శాఖ వివరాలు, కేంద్ర ప్రభుత్వం నిర్వహి స్తున్న ఫార్మకోవిజిలెన్స్ బాధ్యతలను..విశ్లేషణా పద్ధతుల ను గురించి విద్యార్థులకు ఆమె పవర్ పాయింట్ ద్వారా వివరించారు. కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు డాక్టర్ చంద్రకళను శాలువాతో అభినందనలు తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, ఫార్మాడి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, హెచ్ఓడీ డాక్టర్ ఎస్.హేమకుమారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పౌర సమాజం బాధ్యతగా వ్యవహరించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : లైంగిక హింసకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాలకు పౌర సమాజం బాధ్యతగా వ్యవహరించాలని సాహితీవేత్త పోగుల విజయశ్రీ అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'మహిళలకు రక్షణ కల్పించటంలో విఫలమవుతున్న ప్రభుత్వాలు-సమాజం'అనే అంశంపై మహిళా సభ్యులు చర్చించారు. అనంతరం విజయశ్రీ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్లో ఇటీవల చోటు చేసుకుంటున్న వైద్య విద్యార్థిని హత్యాచార గటన దేశ వ్యాప్తంగా మహిళల పట్ల సమాజంలో పెరుగు తున్న హింసాత్మక ఘటనలకు మచ్చుతునక మాత్రమేన న్నారు. మహిళలకు రక్షణ కల్పించటంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. వీటిని నివారించే బాధ్యత ప్రభుత్వాలదే కాదు సమాజానికి కూడా ఉందన్నారు. రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళలుపై జరుగుతున్న దాడులను ఖండించేలా ప్రజలను జాగృతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండా శివరామిరెడ్డి, మాధవి, మణి, జోస్పిన్లు పాల్గొన్నారు.

# యేలూరి హాస్పిటల్స్లో 'ఎండోక్రైనాలజీ వైద్య సేవలు'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు కొత్తపేటలో ఉన్న యేలూరి హాస్పిటల్ నందు నేటి నుంచి ఎండొక్రైనాలజీకి సంబంధించిన వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని యేలూరి హాస్పిటల్స్ అధినేత, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ యేలూరి రామకృష్ణ అన్నారు. మంగళవారం హాస్పటల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పది సంవత్సరాలుగా తమ హాస్పిటల్స్ నందు మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎండొక్రైనాలజిస్ట్ డాక్టర్ సందీప్ మాట్లాడుతూ దయాబెటిక్కు సంబంధించిన అన్ని రకాల వైద్య సేవలు నేటి నుంచి యేలూరి హాస్పిటల్స్ నందు అందుబాటులో ఉంటాయన్నారు. ఇన్సులిన్ చేసుకునే దయాబెటిక్ పేషెంట్స్కు టాబ్లెట్స్తో నయం చేసే వైద్య సేవలు ఉన్నాయని, అదేవిధంగా దయాబెటిస్కు టాబ్లెట్లు వాడుతున్న వారికి టాబ్లెట్లతో పని లేకుండా డైట్ ద్వారా రికవరీ అయ్యే విధంగా వైద్య సేవలు, అదేవిధంగా పాదాలకు ఇన్ఫెక్షన్స్ వస్తే కాలు తీసేసే అవసరం లేకుండా టాబ్లెట్స్తో నయం చేసే వైద్య చికిత్సలు అందించటం జరుగుతుందన్నారు. అలాగే గర్భిణులకు వచ్చే షుగర్ వ్యాధిని మందులతో తగ్గించొచ్చని, థైరాయిడ్కు సంబంధించిన ప్రత్యేకమైన చికిత్సలు కూడా యేలూరి హాస్పిటల్స్ నందు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. బ్రెయిన్కు సంబంధించిన పిట్యూటరీ ట్యూమర్స్కు ఆపరేషన్తో సంబంధం లేకుండా కేవలం టాబ్లెట్స్తో ట్రీట్మెంట్ ఇవ్వడం..తాను శిక్షణ పొందిన ఎండొక్రైనా లజీకి సంబంధించిన మంచి వైద్యాన్ని గుంటూరు ప్రజలకు అందించాలన్న లక్ష్యంతో రాయ వెల్లూరులోని క్రిస్టియన్ మెడికల్ కాలేజ్(సీఎంసీ)నుంచి గుంటూరుకు రావడం జరుగుతుందన్నారు. క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ ముక్కు మానస, పిల్లల వైద్యం నిపుణులు డాక్టర్ రాగ పాల్గొన్నారు.

## దాచేపల్లి ఎంపీడీఓగా పాలా రామకృష్ణ

విశాలాంధ్ర-దాచేపల్లి : దాచేపల్లి ఎంపీడీఓగా పాలా రామకృష్ణ మంగళవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న శోభారాణి రేపల్లె ప్రాంతానికి బదిలీ అయ్యారు. దీంతో పాలా రామకృష్ణ ఏపీ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ నుంచి ఇక్కడకు వచ్చారు. ఈ నేపథ్యంలో రామకృష్ణకు స్వాగతం పలుకుతూ శోభారాణికి వీడ్కోలు చెబుతూ కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందుల జాను, ఈఓపీఆర్డీ నాగేంద్ర రత్నంతో పాటు అన్ని పంచాయతీల్లో కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఏపీ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ విభాగం నుంచి 12 మందిని ఎంపీడీఓలుగా ప్రభుత్వం నియమిం చడంతో వారంతా రాష్ట్రంలోని వివిధ మండలాల్లో తాజాగా విధుల్లో చేరారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం

విశాలాంధ్ర-దాచేపల్లి : మండలంలోని కేసానుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారంలో భాగంగా నేతలు, అధికా రులు కలిసికట్టుగా మంగళవారం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగానే ప్రాధాన్యత క్రమంలో రోడ్లు, మురుగు కాల్వలు, కల్వర్టుల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతి ప్రసాదరావు, కార్య దర్శి నాగేంద్ర రత్నం, కూటమి శ్రేణులు నెల్లూరి రామకోటయ్య, షేక్ జానయ్య, కోటా సాయన్న, బొల్లా కృష్ణారావు, కోటా మధు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన

విశాలాంధ్ర- తెనాలి : తెనాలి, కొలకలూరు, గోవాడ గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది. కొలకలూరులో ఉదయం క్షేత్ర ప్రదర్శన, గ్రామ సభ నిర్వహిం చారు. మండల వ్యవసాయాధికారి ప్రేమ్సాగర్ మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతులలో అవగాహన కలుగుతుందన్నారు. పంటలలో చీడపీడలు వాటి నివారణ, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి గురించి వివరించారు. గుడివాడలో లామ్ ఫామ్, గుంటూరు శాస్త్రవేత్త డాక్టర్ రత్నం మాట్లాడుతూ వాతావరణంలో వున్న మార్పులు చేర్పులు వాటి ప్రభావం పంటలపై ఏవిధంగా వున్నదో తెలిపారు. వరిలో వచ్చు వాతావరణం పంటపై ఎలా ప్రభావం చూపిస్తుందో తెలిపారు. వరిలో వచ్చే తెగుళ్ళు నివారణ చర్యలు ఫ్లుబెండమైడ్ అనే మందును వాడాలని చెప్పారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ కయూమ్, నాగరాజు, వంశీ, శివతేజ, ఎఈఓ మోహన్, సూపర్వైజర్లు, రైతులు పాల్గొన్నారు.

## సంక్షోభంలోనూ సంక్షేమం అందించిన ప్రభుత్వం: ఎమ్మెల్యే కన్నా

విశాలాంధ్ర-సత్తెనపల్లి : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా 100 రోజుల పరిపాలనలో సాధించిన విజయాలను ప్రజలకు వివరించడానికి సత్తెనపల్లిలో మంగళవారం జరిగిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్నా సీసీ డ్రైన్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. అనంతరం మాట్లాడుతూ సంక్షోభంలోనూ సంక్షేమం అందించిన కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన పెన్షన్లు, జీతాలు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. ప్రతి ఇంటికి మేలు చేకూర్చడమే మా ప్రభుత్వం లక్ష్యమన్నారు. ప్రజా ప్రభుత్వం 100 రోజుల పాలనలో ప్రజలు 100 శాతం సంతృప్తిగా ఉన్నారన్నారు. ఇది మంచి ప్రభుత్వం అని ప్రశంసిస్తున్నారన్నారు. గడపగడపకు తిరిగి 100 రోజుల పాలన గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వంద రోజుల పాలనలో అభివృద్ధి-సంక్షేమం చూసి మాది మంచి ప్రభుత్వమని ప్రజలే అంటున్నారని అన్నారు. వివిధ హోదాల్లో ఉన్న ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇది ప్రజా ప్రభుత్వం

విశాలాంధ్ర-మాచర్ల: ఇది మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా టీడీపీ సీనియర్ నాయకులు మంజుల వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాలతో మంగళవారం పట్టణంలోని 13వ వార్డులో పర్యటించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వ 100 రోజుల పాలనలో జరగాల్సిన అభివృద్ధి కంటే మరింత అభివృద్ధిని చేసి చూపించారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడటం ముఖ్యమంత్రి చంద్రబాబు నైజమని, సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఇప్పటికే కొన్ని హామీలు అమలు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో దేవళ్ళ సదా ప్రసాద్, శివాంజనేయులు, కేశవ, నిఖిల్, నవీన్, లక్ష్మయ్య, రవి పాల్గొన్నారు.

## పంట దిగుబడులపై అవగాహన

విశాలాంధ్ర-దాచేపల్లి: నగర పంచాయతీ పరిధిలోని దాచేపల్లి, నడికుడి పొలాల్లో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది సభలు నిర్వహించారు. రైతు సేవా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఈ సభల్లో ఏఓ పాపకుమారి మాట్లాడుతూ భూ సార పరీక్షల నుంచి పంట దిగుబడి వరకు తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం పొలాలకు వెళ్లి పత్తి పంటను పరిశీలించారు. వాటిలో గుర్తించిన చీడ పీడల నివారణకు తగిన సూచనలిచ్చారు.

## 29న గోదావరి టాలెంట్ టెస్టు

విశాలాంధ్ర-శావల్యాపురం : ఈ నెల 29వ తేదీ జరగబోయే గోదావరి టాలెంట్ టెస్టును నియోజకవర్గంలోని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగసురేష్ అన్నారు. మండలంలోని కనుమర్లపూడి గ్రామ శివారులో ఉన్నటువంటి సంసిద్ ఇంటర్నేషనల్ పాఠశాలలో గోదావరి టాలెంట్ టెస్టుపై గోడపత్రికను మంగళవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈ టాలెంట్ టెస్ట్‌లో నియోజకవర్గ పరిధిలోని 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు అర్హులు. 27 లోపు నమోదు చేసుకోవాలన్నారు. 9989138989లో సంప్రదించాలన్నారు. క్యాంపస్ మేనేజర్ బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కూటమితోనే ప్రజలకు సుపరిపాలన : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో మంగళవారం నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్‌తో కలిసి టీడీపీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డేగల ప్రభాకర్ వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై 'ఇది మంచి ప్రభుత్వం' బ్రోచర్‌ను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వంద రోజుల్లో అవ్వా, తాతలకు నెలకు రూ.4 వేలు పింఛన్, దివ్యాంగులకు నెలకు రూ.6 వేలు అందించినట్లు తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసి ప్రజల ఆస్తుల భద్రత కల్పించామని, నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ ప్రకటన, అనేక మంది పేదల ఆకలి తీర్చుతున్న అన్న క్యాంటీన్ల ఏర్పాటు జరిగిందన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సుపరిపాలన అందించాలని దిశగా పని చేస్తున్నాయన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

## లింగ భేదం లేని సమాజానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : లింగ భేదం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రజలకు పిలుపునిచ్చారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో 'స్త్రీ, పురుష సమానత్వం'పై అవగాహన సదస్సు మంగళవారం డీబీఆర్సీ బి.స్వెర్ కార్యాలయంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ గుంటూరు, పల్నాడు జిల్లాల రీజినల్ కో-ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా దేవకుమార్ పాల్గొని మాట్లాడుతూ సమాజంలో స్త్రీ, పురుషులు తేడా లేకుండా ఆడ, మగ పిల్లలను సమానంగా చూడటంలో తల్లిదండ్రులు పాత్ర ఎంతో ముఖ్యమైనదన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి లింగ వివక్ష లేని సమాజాన్ని స్థాపించడం కోసం మనమందరం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. డీబీఆర్సీ రాష్ట్ర మహిళ కో-ఆర్డినేటర్ హేమలత మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి కొన్ని దశాబ్దాలు గడిచిన ఇప్పటికీ స్త్రీల పట్ల అవమానాలు, అత్యాచారాలు, హత్యలు, దోపిడి జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, వన్ స్టాప్ సెంటర్ అడ్వకేట్ విజయలక్ష్మి, అమల, భాస్కర్, వడ్డే రవితేజ, కూరపాటి నిర్మల, బందెల రమేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం దీక్షకు మద్దతుగా ధర్మ దీక్ష

విశాలాంధ్ర-గురజాల: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన తిరుమల తిరుపతి దేవస్థానంలో కొన్ని కోట్ల మంది భక్తులు ప్రసాదంగా స్వీకరించే లడ్డులో కలిపిన నెయ్యిలో కల్తీ జరిగిన నేపథ్యంలో అందుకు ప్రాయశ్చిత్తంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేపట్టిన 11 రోజుల ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా గురజాల పట్టణంలోని వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాల ఆవరణలో ఉన్నటువంటి సరస్వతి దేవి విగ్రహం వద్ద జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి బడిదెల శ్రీనివాసరావు మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. హైకోర్టులో ఏజీపిగా నియమితులైన కూరకుల శివ ప్రసాద్ ఈ పూజకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు, లెక్చరర్లు, నాయకులు ఉప్పిడి నరసింహారావు, కౌన్సిలర్ నేలవల్లి బొల్లయ్య, తెదేపా పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీను, నెల్లూరి మల్లయ్య, చలవాది నారాయణ, భీమా వెంకటేశ్వర్లు, మాలపాటి రత్నాకర్, జక్కా కళ్యాణ్ చక్రవర్తి, అట్లా అంకరావు తదితర పార్టీ కార్యకర్తలు, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం గర్వించదగిన తత్వశాస్త్రవేత్త సచ్చిదానందమూర్తి

విశాలాంధ్ర- తెనాలి : ప్రపంచం గర్వించదగిన భారతదేశంలోని ఆరుగురు ప్రముఖ తత్వశాస్త్రవేత్తలలో ఒకరు పద్మవిభూషణ్ కొత్త సచ్చిదానందమూర్తి అని ప్రముఖ కవి, కథారచయిత, గిరిజన సంక్షేమశాఖ విశ్రాంత సంచాలకులు వాడ్రేవు చినవీరభద్రుడు అన్నారు. సుప్రసిద్ధ తత్వశాస్త్రవేత్త కొత్త సచ్చిదానందమూర్తి శతజయంతిని పురస్కరించుకుని ఆయన జీవిత విశేషాలను తెలియజేస్తూ ప్రముఖ పాత్రికేయుడు బీఎల్. నారాయణ రచించిన పుస్తకాన్ని స్థానిక బుర్రిపాలెంరోడ్డులోని శ్రీవివేకానంద సెంట్రల్ స్కూల్లో మంగళవారం ఉదయం ఆవిష్కరించారు. సభకు వివేక విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ రావిపాటి వీరనారాయణ అధ్యక్షత వహించారు. చినవీరభద్రుడు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ చైనా, జపాన్ దేశాలు భారతదేశంలోని తత్వవేత్తలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తరువాత డాక్టరేట్ ఇచ్చింది కొత్త సచ్చిదానందమూర్తికే అన్నారు. భారతదేశంలో అనేకమంది తత్వవేత్తలు ఉంటే ఎక్కువమంది ప్రముఖులు తెలుగువారన్నారు. నేటి యువత తత్వవేత్తల గురించి పట్టించుకోరు. అభిమానించే యువతను రాజకీయనాయకులు కార్యకర్తలుగాను, ఫేస్‌బుక్‌లో ట్రోలర్స్‌గాను, సినీ తారలు పాలాభిషేకాలు చేయించుకోవడానికి, క్రీడాకారులు చప్పట్లు కొట్టించుకోవడానికి వాడుకుంటారు. బానిసగా మారకు, నీకు నువ్వు స్వతంత్ర మానవుడిగా మారు, ప్రశ్నించడం నేర్చుకో, నీకు నువ్వు ఒక దీపంగా మారి నీ వెలుగులో నిన్ను అధ్యయనం చేసుకో అని ఒక తత్వవేత్త మాత్రమే చెబుతాడు. ముస్లిం అయినటువంటి షాజహాన్ కుమారుడు దారాషికో మన ఉపనిషత్తులను తొలిసారిగా విదేశీభాష అయిన పర్షియన్ భాషలోకి అనువదింపజేసి ప్రపంచానికి పరిచయం చేస్తే ఆ తరువాత అవి అనేక ప్రపంచ భాషల్లోకి అనువదించారు. ఇటువంటి మహనీయులు, తత్వవేత్తల గురించి నేటి యువతకు తెలియాలి. సచ్చిదానందనంద మూర్తి ఉద్యోగం కోసం కాకుండా జ్ఞాన సముపార్జన కోసం విద్యాభ్యాసం చేశారు. కళాశాలలో (ఎఫ్.ఏ.- ఇంటర్) విద్యాభ్యాసం చేస్తున్న సమయంలోనే భగవద్గీతకు వ్యాఖ్యానం రాస్తే ఆయన గురువు పి.జె. రాజు ఎంతగానో ప్రశంసించారని చిన వీరభద్రుడు అన్నారు. దళిత సార్వత్రిక విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి ఆ పేరు పెట్టడానికి ప్రధాన కారణం సచ్చిదానందమూర్తి అని, విశ్వవిద్యాలయాన్ని గుంటూరు, విజయవాడ మార్గంలో ఏర్పాటు చేయాలన్నది కూడా వారి సూచనే అని అన్నారు. చైతన్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి మాట్లాడుతూ భారతదేశానికి ప్రపంచంలోనే పేరు తెచ్చిన తత్వవేత్త సచ్చిదానందమూర్తి అన్నారు. కార్యక్రమంలో వివేక విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె. రామరాజు, సచ్చిదానందమూర్తి కుమారుడు కృష్ణ, పుస్తక రచయిత బి.ఎల్. నారాయణ, నాగళ్ల వెంకటరత్న, భీమేశ్వర ప్రసాద్, బాలసాహితీవేత్త షేక్ అబ్దుల్ హకీం జాని, సినీ దర్శకుడు దిలీప్‌రాజా, వజ్రాల రామలింగాచారి, వేమూరి విజయభాస్కర్, యద్దనపల్లి వెంకటేశ్వరరావు, సచ్చిదానంద మూర్తి కోడలు సరళ తదితరులు పాల్గొన్నారు.

## క్షవరవృత్తికి పేటెంట్ హక్కు కల్పించాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కార్పొరేట్ శక్తులు ధనిక వర్గాలకు చెందిన వడ్డీ వ్యాపారస్తులు సెలూన్ రంగంలోకి ప్రవేశించి అనాదిగా క్షవరవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న నాయీబ్రాహ్మణ వృత్తిదారుల పొట్ట కొట్టటానికి ముందుకు రావడం అత్యంత దుర్మార్గమని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి క్షవరవృత్తిదారులకు పేటెంట్ హక్కు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు డిమాండ్ చేశారు. క్షవరవృత్తికి సంబంధం లేని దనిక వర్గాల వారు సెలూన్స్ ఏర్పాటు చేయటాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం స్థానిక పాత గుంటూరు ప్రధాన రహదారిలో క్షవరవృత్తిదారులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. యాదవ బజారు గాంధీ బొమ్మ సెంటర్‌లో ఈ మధ్యకాలంలో ఇతరులు ప్రారంభించిన సెలూన్ ముందు బైఠాయించి ఇతరులు సెలూన్స్ పెట్టి నాయీబ్రాహ్మణులు పొట్టలు కొట్టొద్దని నిరసనకు దిగారు. నాయీబ్రాహ్మణ సౌందర్య శాలల సంక్షేమ సంఘం గుంటూరు అర్బన్ కమిటీ కన్వీనర్ కే బతేశ్వరరావు, కో కన్వీనర్ నాగులపంచ రవీంద్ర, ఇంటూరు తులసీరామ్, నాయీబ్రాహ్మణ జేఏసీ జిల్లా నాయకులు నిడుముక్కల రాంబాబు, మార్టూరి రాఘవ, జూపూడి శ్రీనివాసరావు, నల్లపు నీలాంబరం కార్యక్రమానికి మద్దతు తెలియజేశారు. పెద్దప్రోలు శ్రీమన్నారాయణ, కొమ్మూరి నాగరాజు, గంగాధర భాస్కర్, అలవలపాటి సుబ్రహ్మణ్యం, గంధం నాగరాజు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## చంద్రబాబు నిర్ణయంపై క్రైస్తవ సమాజం హర్షం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే క్రైస్తవ పెద్దలు క్రిస్టియన్ భవన్ గురించి కానీ, క్రైస్తవుల సమస్యలు గురించి కానీ రాష్ట్రంలోని వరద పరిస్థితుల వలన ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకురాకపోయినా క్రైస్తవుల పట్ల గౌరవం, విశ్వాసంతో క్రిస్టియన్ భవన్ కొరకు రూ.10 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించమని అధికారులను ఆదేశించడం సంతోషకరమని, చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయంతో క్రైస్తవ సమాజం హర్షం వ్యక్తం చేశారని రాష్ట్ర క్రిస్టియన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల ఇమ్మానుయేల్ అన్నారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో క్రిస్టియన్ భవన్ నిర్మాణం కొరకు 2 ఎకరాల భూమి కేటాయించి రూ.16 కోట్ల నిధులు విడుదల చేసి భవన నిర్మాణం చేపట్టి 90 శాతం పనులు పూర్తి చేసారు. వైసీపీ పభుత్వం అధికారంలోకి రావడంతో క్రిస్టియన్ భవన్ మూతపడిపోయింది. దీంతో క్రైస్తవులు చాలా ఇబ్బంది పడ్డారన్నారు. క్రైస్తవ సమాధులకు స్థలాలు సరిపోక క్రైస్తవులు ఇబ్బందులు పడకూడదని అధికారులు పరిశీలించి వీలైనంత త్వరగా స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్లకు ఆదేశించారన్నారు. సమావేశంలో బురదగుంట వెంకటరావు, కారంగి అనీల్ కుమార్, బొబ్బిలి రామారావు, తిరుపతిరావు పాల్గొన్నారు.

# జాతీయ సేవా పథకం అవతరణ దినోత్సవం

**విశాలాంధ్ర-గుడ్లవల్లేరు:** స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో జాతీయ సేవా పథకం అవతరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండలంలోని సింగలూరులో గల భగవద్గీత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి శ్యామ్ కుమార్ విచ్చేసారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 24న ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి మాట్లాడుతూ యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించి దేశ భవిష్యత్తులో భాగస్వాములను చేయాలని ఉద్దేశంతో ఈ జాతీయ సేవా పథకానికి అంకురార్పణ జరిగిందని తెలియజేశారు. విద్య అనేది తనను తాను సంస్కరించుకోవడానికి తోడ్పడుతుందని అందువల్ల విద్యార్థులను ఈ సేవా పథకంలో భాగస్వాములుగా చేయడమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు డాక్టర్ వి నవీన్ కుమార్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కృష్ణాజిల్లా, జి. సోమరాజు ఆఫీస్ సూపర్ ఇండెంట్ ఎస్ ఆర్ జి ఈ సి. గుడ్లవల్లేరు, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రతినిధి వి ఎల్ వినోద్ కుమార్ మరియు అధ్యాపకులు డాక్టర్ ఎస్ కే అమీనా బీ, డాక్టర్ పి రవిష, డాక్టర్ టి ప్రశాంతి, డాక్టర్ టీ బాలకృష్ణ, టి శ్రావణి, కె పరిమళ, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు లక్ష విరాళం

**విశాలాంధ్ర-చల్లపల్లి :** చల్లపల్లి మండలం మంగళాపురం గ్రామానికి చెందిన రావెళ్ల ఫౌండేషన్ చైర్మన్ రావెళ్ళ ఉదయ్ కుమార్ సీఎం చంద్రబాబు ని కలిసి వరద బాధితుల సహాయార్థం లక్ష రూపాయల చెక్ అందచేసారు. ఈ సందర్భంగా రావెళ్ళ ఫౌండేషన్ తరపున వారు చేస్తున్న వివిధ కార్యక్రమాలు సీఎం కు వివరించారు. వారి సేవల్ని చంద్ర బాబు మెచ్చుకున్నారు. కార్యక్రమంలో కిలారు సోమశేఖర్, బత్తిన రాజేష్ బాబు, కాకర్లపూరి తేజా రాజు పాల్గున్నారు.

## విద్యార్థికి కంప్యూటర్ ..విద్యార్థినికి సహాయం

**విశాలాంధ్ర-చల్లపల్లి :** పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని చల్లపల్లి సీఐ కే.ఈశ్వరరావు అన్నారు. చల్లపల్లి ఉప సర్పంచ్ ముమ్మనేని నాని తన పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బిటెక్ విద్యార్థి జన్ను వరుణ్‌కుమార్‌కు డెల్ ల్యాప్ టాప్ కంప్యూటర్‌ను విద్యార్థి తండ్రి నాంచారయ్యకు సీఐ ఈశ్వరరావు అందించారు. బిటెక్ విద్యార్థిని నిహారికకు చదువు నిమిత్తం రూ.10వేలను తండ్రి పిన్నిగంటి రవికి ఎస్ఐ పివిఎస్ సుబ్రహ్మణ్యం చేతులమీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు అంబటి భువనేశ్వరరావు, టీడీపీ నేతలు జన్ను సాంబయ్య, షణ్ముఖ పాండురంగారావు, బత్తుల ప్రసాద్, బెల్లంకొండ పోతురాజు, జన్ను వినయ్, పరిసే రాంబాబు, తెలుగుయువత నేత మోర్ల శివ, వ్యాపారవేత్త షేక్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయసేవాపథకం దినోత్సవ వేడుకలు

**విశాలాంధ్ర-బంటుమిల్లి :-** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జాతీయ సేవా పథకం దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. జగన్ మోహన రావు సారథ్యంలో ఈ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. సందర్భంగ ప్రిన్సిపాల్ ఎస్.జగన్ మోహనరావు మాట్లాడుతూ సేవా తత్పరత,దేశభక్తి, సామాజిక స్పృహ లక్ష్యాలుగా విద్యార్థులు అలవర్చుకొని, ఉత్తమ వ్యక్తిత్వం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్.ఎస్.ఎస్ గురించి క్లుప్త పరిచయాన్ని యం.శ్రావణి,ఎన్.ఎస్.ఎస్ ఉద్దేశ్యాన్ని జహీర్, ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాల్ని పి. స్వరూప అనే విద్యార్థులు చాలా చక్కగా తెలియజేశారు.

## హిందుస్థాన్ స్కౌట్ అండ్ గైడ్స్ ఉపాధ్యక్షునిగా మోహన్ కృష్ణ

**విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) :** హిందుస్థాన్ స్కౌట్ అండ్ గైడ్స్ ఉపాధ్యక్షునిగా విశాఖపట్నం జిల్లా నుండి వరద మోహన్ కృష్ణ ను నియమించిన చైర్మన్ రావి ముత్యాల రాజు తెలిపారు.మంగళవారం గాంధీనగర్ లోని హిందుస్థాన్ స్కౌట్ అండ్ గైడ్స్ హెడ్ క్వార్టర్ కమిషనర్ మానికొండ శ్రీధర్ కార్యాలయములో నిర్వహించిన సమావేశంలో నూతన రాష్ట్ర ఉపాధ్యక్షునిగా చైర్మన్ రావి ముత్యాలరాజు నియమించగా హిందుస్థాన్ స్కౌట్ అండ్ గైడ్స్ రాష్ట్ర చీఫ్ కమిషనర్ డి రామ గంగాధర్ ,హెడ్ క్వార్టర్ కమిషనర్ మానికొండ శ్రీధర్ లో వరద మోహన్ కృష్ణ కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నూతన ఉపాధ్యక్షులు వరద మోహన్ కృష్ణ మాట్లాడుతూ నా బాధ్యతలు తప్పకుండా పాటించి హిందుస్థాన్ స్కౌట్ అండ్ గైడ్స్ రాష్ట్రంలో ఉత్తమ సంస్థగా అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో అత్యధిక స్థాయిలో ఉండే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.విద్యార్థులలో దేశభక్తి మోరల్ వాల్యూస్ ఉత్తమ విద్యార్థులుగా రూపొందటానికి తన వంతు సంపూర్ణంగా పనిచేస్తానన్నారు.

## వరద బాధితులకు రూ.10 లక్షల విరాళం

**విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట:** వరద బాధితుల సహాయార్థం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకు ది కృష్ణా డిస్ట్రిక్ ఫైనాన్సియర్స్ అసోసియేషన్ సభ్యులు కలిసి 10 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగ సీఎం చంద్రబాబు అసోసియేషన్ సభ్యులను అభినందించారు. వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావడం అభినందనీయమని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ది కృష్ణా డిస్ట్రిక్ ఫైనాన్సియర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ వరద బాధితుల సహాయార్థం తమ అసోసియేషన్ తరపున సీఎం చంద్రబాబును కలిసి పది లక్షల రూపాయల చెక్కును అందించడం జరిగిందన్నారు. తమ అసోసియేషన్ తరపున పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు వ్యాపార పారిశ్రామికవేత్తలు మరింత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబును కలిసిన వారిలో అసోసియేషన్ కార్యదర్శి వి.నాగార్జున,కోశాధికారి టి. హరికృష్ణ, సుంకర వీరభద్రరావు, బివై. నారాయణాయరావు తదితరులు పాల్గొన్నారు..

## వరద బాధితులకు ఫెనామ్ రూ.20 లక్షలు

**విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట:** ఇంటెలిజెంట్ టాలెంట్ ఎక్స్‌పీరియన్స్‌లో అంతర్జాతీయ అగ్రగామి అయిన ఫెనామ్ ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో వరదల వల్ల ప్రభావితమైన బాధితులకు సహాయార్థం ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి 20 లక్షల చెక్కును అందించారు. ఫెనోమ్ సమాజ శ్రేయస్సు కొరకు సంక్షోభ సమయాల్లో సహాయం చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శివ ఆకెళ్ళ, ఫైనాన్స్ డైరెక్టర్ శ్రీధర్ చిలుకూరి, హెచ్ ఆర్ అండ్ టాలెంట్ అక్విజిషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ పిండి, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి సత్య బొలిశెట్టి పాల్గొన్నారు.

## ఇంటెలిజెంట్ సియువి, ఎంజి విండ్సర్, ఎక్స్ షోరూం ధరలను ప్రకటించిన జెఎస్డబ్ల్యు ఎం జి మోటార్స్

**విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట :** జె ఎస్ డబ్ల్యూ ఎం జి మోటార్ ఇండియా ఇటీవల విడుదల చేసిన ఎంజి విండ్సర్ ధరలను 13,49,800 (ఎక్స్-షోరూమ్) వద్ద ప్రకటించిందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. భారతదేశపు 1వ ఇంటెలిజెంట్ సి యు వి సెడాన్ సౌలభ్యాన్ని ఎస్ యు వి యొక్క విస్తీర్ణాన్ని మిళితం చేసి వినియోగదారులకు విలాసవంతమైన బిజినెస్-క్లాస్ అనుభవాన్ని అందిస్తుందన్నారు.ఈ సందర్భంగా మిస్టర్ సతీందర్ సింగ్ బజ్వా, (చీఫ్ కమర్షియల్ ఆఫీసర్, జెఎస్డబ్ల్యు ఎం జి మోటార్ ఇండియా) మాట్లాడుతూ ఎంజి విండర్స్ దాని ఆకర్షణీయమైన ప్యాకేజింగ్ మరియు ధర ద్వారా ప్రజలను ఎలక్ట్రిక్ వాహనాల జీవనశైలికి మారేలా ప్రోత్సహిస్తుందన్నారు. ఇది ఎలక్ట్రిక్ కార్లను కొనుగోలు చేయడానికి మరింత మంది వినియోగదారులను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ అనుకూల భవిష్యత్తుకు మారడాన్ని వేగవంతం చేస్తుందనడంలో మాకు ఎటువంటి సందేహం లేదన్నారు. సెంటర్ కన్సోల్‌లోని భారీ 15.6" గ్రాండ్‌వ్యూ టచ్ డిస్‌ప్లే స్మార్ట్ కనెక్టివిటీ ఫీచర్లు మరియు లీనమయ్యే వినోదాన్ని అందిస్తున్నదన్నారు.

## 'న్యూన్యూయు' క్యాంపెయిన్‌ని ప్రారంభించిన మ్యాక్స్ ఫ్యాషన్

**విశాలాంధ్ర-విజయవాడ:** దుబాయ్‌కు చెందిన ల్యాండ్‌మార్క్ గ్రూప్ సంస్థ ఫ్యాషన్ బ్రాండ్ మాక్స్ ఫ్యాషన్ ఇప్పుడు 'న్యూన్యూయు' పేరుతో సరికొత్త ప్రచారాన్ని మొదలుపెట్టిందని మ్యాక్స్ ఫ్యాషన్ మార్కెటింగ్ హెడ్ పల్లవి పాండే, రీజనల్ హెడ్ సుమిత్ చందనా తెలిపారు. ప్రఖ్యాత నటి, స్టైల్ ఐకాన్ కల్కి కేక్లాతో ప్రత్యేక సహకారంతో మ్యాక్స్ ఫ్యాషన్ బ్రాండ్ సరికొత్త అధ్యాయంలోకి అడుగు పెట్టడానికి సిద్ధమైందన్నారు. వర్క్ వేర్, క్యాజువల్ అవుట్‌ఫిట్‌లు, ఫ్యూజన్ ఫెస్టివ్ వేర్ లేదా హై-గ్లామ్ అకేషన్ వేర్) కోసం సరికొత్త ఆవిష్కరణలను సిద్ధం చేశామన్నారు. ఈ ప్రచారంలో ప్రధానంగా ఈ సీజన్‌కు అద్భుతంగా నప్పే స్టైల్‌ని హైలెట్ చేసామని, ఈ స్టైలిష్ కలెక్షన్‌ను వినియోగదారుల దగ్గరకు తీసుకెళ్లగలిగే అసాధారణ, స్టైల్ ఐకాన్ కోసం కల్కి కేక్లాతో తీసుకున్నామన్నారు. ఈ సరికొత్త 'న్యూన్యూయు' కలెక్షన్‌తో, మ్యాక్స్ ఫ్యాషన్... వెస్టర్న్ అండ్ ఫెస్టివల్ లేటెస్ట్ స్టైల్స్ అందుబాటులో ఉంటాయన్నారు. దేశవ్యాప్తంగా 210కి పైగా నగరాల్లోని 520కి పైగా ఉండే స్టోర్‌లు, ఆన్‌లైన్‌లో డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు డాట్ మ్యాక్స్ ఫ్యాషన్ డాట్‌ఇన్‌లో వినియోగదారులకు అందుబాటులో ఉంటాయన్నారు.

## ఐఐఎఫ్ఎల్ ఫినాన్స్ రుణమేళా నెలకి 1% వడ్డీ

**విశాలాంధ్ర-విజయవాడ:** ఐఐఎఫ్ఎల్ ఫినాన్స్ అనేది భారతదేశంలో అగ్ర నాన్ బ్యాంకింగ్ ఫినాన్స్ సంస్థ సెప్టెంబర్ 25 నుంచి సెప్టెంబర్ 30, 2024 గోల్డ్‌లోన్ మేళాని ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ప్రకటించనుంది. ఈ వ్యవధిలో వినియోగదారులకు బంగారు రుణాలను నెలకి 1% వడ్డీ రేటుని సున్నా ప్రోసెసింగ్ చార్జ్‌తో బంగారు రుణాలను పొందే అవకాశం ఉంది. ఈ బంగారు రుణం మేళ ద్వారా, ఐఐఎఫ్ఎల్ ఫినాన్స్ ఆర్థిక సహాయం కావాలి అనుకునే వారికి తక్కువ ధరలకు బంగారు రుణాలను అందిస్తూ మన్నికైన క్రెడిట్‌ని అందించాలనే గమ్యంతో కొనసాగుతుంది. భరత దేశం అంతటా ఉన్న శాఖలతో, ఎలాంటి ఇబ్బంది లేని అనుభవాన్ని అందిస్తుంది. ఐఐఎఫ్ఎల్ ఫినాన్స్, రుణ అభ్యర్థనలను సమర్థవంతంగా ప్రాసెస్ చేయడానికి, సేవలందించడానికి ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ సిద్ధంగా ఉందని ఐఐఎఫ్ఎల్ ఫినాన్స్ బంగారు రుణాల అధిపతి సౌరభ్ కుమార్ అన్నారు.

## వ్యవసాయం లాభసాటిగా పొలం పిలుస్తుంది

**విశాలాంధ్ర-గుడ్లవల్లేరు:** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు దోహదపడే వ్యవసాయ విస్తరణ కార్యక్రమమే ఈ పొలం పిలుస్తుంది అని మండల వ్యవసాయ అధికారి ఎల్ సునీల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అంగలూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం శేరికల్వపూడి, కుచికాయలపూడి గ్రామాలలో ఈ పొలం పిలుస్తుంది కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలియజేశారు. అనంతరం సునీల్ కుమార్ రైతులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రతి మంగళ, బుధ వారాల్లో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులు పొలంబాట కార్యక్రమంలో పంటల సాగు పై రైతులతో చర్చలు నిర్వహించడం జరుగుతుందని అని తెలిపారు. క్షేత్ర సమస్యలకు తక్షణ పరిష్కారం సూచించడం మరియు తక్కువ పెట్టుబడి, అధిక ఉత్పత్తి, ఎక్కువ నికరాదాయం దిశగా ప్రోత్సహించడం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పశు వైద్యాధికారి జె. చింతయ్య, గ్రామ సర్పంచ్ మేడేపల్లి రవికుమార్, తదితర రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇది మంచి మనస్సు ఉన్న ప్రభుత్వం

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ మోహన్ రెడ్డి అడ్డుగోలుగా రాష్ట్రాన్ని దోచుకున్నాడని, ప్రశ్నించిన వారిపై దాడులకు తెగబడుతూ రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చేశారని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆగ్రహం వ్యక్తం చేశారు.జగన్ మోహన్ రెడ్డి పరిపాలన ఒక నియంతను తలపించిందని కాబట్టే ఎన్నికల్లో ప్రజలు సరైన గుణపాఠం చెప్పారని అన్నారు. మంగళవారం జగ్గయ్యపేట పట్టణంలో మిట్టగూడెం గర్ల్స్ హై స్కూల్ వద్ద ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో నాయకులు మరియు అధికారులతో కలిసి ఎమ్మెల్యే తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ వంద రోజుల పాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుంటూ ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలు, స్టిక్కర్లు అంటించారు. అనంతరంవంద రోజుల కూటమి పాలనపై ప్రజలు సంతోషంగా ఉన్నారని, వంద రోజుల్లో వందకు మించి మంచి పనులు చేసిన ప్రభుత్వం ఇదేనని ప్రజలే కొనియాడుతున్నారని అన్నారు. నాటి వైసీపీ పాలనలో ధ్వంసమైన వ్యవస్థలను కూటమి ప్రభుత్వం తిరిగి గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. యువతకు చదువుతోపాటు ఉద్యోగ భరోసా కల్పించేందుకు ఐటీ రంగాన్ని అభివృద్ధి చేస్తామని, రాష్ట్రాన్ని 2047 విజన్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి

చంద్రబాబునాయుడు ముందుకు తీసుకెళ్తారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రజా నాయకుడిగా, సేవకుడిగా గుర్తింపు పొందారని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని అన్నారు. తిరుమల శ్రీవారి ఆలయాన్ని వైసీపీ నాయకులు దోచుకున్నారని, హిందువుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించిన వారికి శిక్ష తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాదం పప్పులతో హృదయాన్ని ఆరోగ్యంగా, సంతోషంగా ఉంచండి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రపంచ హృదయ దినోత్సవాన్ని ప్రతి ఏటా సెప్టెంబర్ 29న జరుపుకుంటారు. ఇటీవలి అధ్యయనంలో 29.4 శాతం స్వీయ నివేదిత హృదయ సంబంధ వ్యాధుల ప్రాబల్యాన్ని వెల్లడించారు. గుండె జబ్బులకు వ్యతిరేకంగా జరిపే పోరాటంలో బాదం ఒక శక్తివంతమైన తోడ్పాటుగా ఉంటుంది. ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, జింక్, డైటరీ ఫైబర్, మెగ్నీషియం, పొటాషియంతో సహా 15 ముఖ్యమైన పోషకాలతో హృదయానికి ప్రయోజనాన్ని బాదం అందిస్తుంది. చక్కటి సమతుల్య ఆహారంలో కొన్ని బాదం పప్పులను చేర్చడం, గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి, కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించడానికి ప్రయోజనకరమైన అలవాటుగా చెప్పవచ్చు.

## బోల్డ్ న్యూ ప్రోగ్రాంను ప్రారంభిస్తోన్న కోర్టెవా అగ్రిసైన్స్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో అగ్రి-వేల్యూ చెయిన్ లో 2030 నాటికి రెండు మిలియన్ల మంది మహిళలకు మద్దతు ఇవ్వడానికి సమగ్రమైన ప్రోగ్రాంను కోర్టెవా అగ్రిసైన్స్ ప్రారంభిస్తోంది. లక్ష్యభరితమైన మద్దతు, సాధనాలు, వ్యవస్థలను కేటాయించడం ద్వారా, కోర్టెవా మహిళలను రైతులు, పరిశోధకులు, ఔత్సాహికులుగా ప్రారంభించే లక్ష్యాన్ని కలిగి ఉంది. ఈ చొరవ వనరులను సమానంగా పొందడం, నిర్ణయాలు చేసే బాధ్యతలను ప్రోత్సహిస్తుంది. ఉత్పాదకతను మెరుగుపరిచే టెక్నిక్స్ ను మెరుగుపరుస్తూ, ఆహార భద్రతను పెంచుతోంది. ఈ ప్రోగ్రాం సంప్రదాయబద్ధమైన కార్పొరేట్ బాధ్యతను అధిగమించింది. లింగ సమానత్వాన్ని సమీకృతం చేసే ఉద్యమాన్ని, సుస్థిరమైన అభివృద్ధి, ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహిస్తోంది.

## డైసన్ నుంచి ఆన్‌ట్రాక్ హెడ్‌ఫోన్‌లు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో తన మొదటి ఆన్‌ట్రాక్ హెడ్‌ఫోన్‌లను డైసన్ ఆవిష్కరించింది. భారతదేశం యొక్క డైసన్ ఆన్‌ట్రాక్ హెడ్‌ఫోన్స్ అంబాసిడర్, మ్యూజిక్ ఐకాన్ బాద్‌షాతో పాటు చీఫ్ ఇంజనీర్ జేక్ డైసన్ న్యూఢిల్లీలో నిర్వహించిన విడుదల కార్యక్రమంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఉత్పత్తిని పరిచయం చేశారు. అదనంగా, వారు రాబోయే ఓటీటీ షో 'ఆన్ ట్రాక్ టు స్టార్‌డమ్' ట్రైలర్‌ను ప్రదర్శించారు. ఇది సంగీతాన్ని రూపొందించడంలో బాద్‌షా సృజనాత్మక ప్రక్రియను వీక్షకులకు తెలియజేస్తుంది. రూ.44,900 ధరతో, డైసన్ ఆన్ ట్రాక్ హెడ్‌ఫోన్‌లు భారతదేశంలోని డైసన్ డాట్ కామ్, డైసన్ డెమో స్టోర్‌లలో అందుబాటులో ఉన్నాయి.

## ఇండస్ట్రీ 4.0 విభాగంలో.. నామిక్ విద్యార్థులకు 'వరల్డ్ స్కిల్స్' పోటీలలో కాంస్య పతకం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రతిష్టాత్మక 'వరల్డ్ స్కిల్స్ కాంపిటీషన్ 2024'లో ఇండస్ట్రీ 4.0 విభాగంలో నామ్క్ (న్యూ ఏజ్ మేకర్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) విద్యార్థులు కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. ఫస్ట్ బ్యాచ్కు చెందిన మెకానికల్ ఇంజనీర్లు సత్యజిత్ బాలకృష్ణన్, ద్రుమిల్కుమార్ ధీరేంద్రకుమార్ గాంధీ ఈ ఘనత సాధించారు. ఈ పోటీలు ఫ్రాన్స్‌ని లియాన్లో సెప్టెంబర్ 10 నుంచి 15వ తేదీ వరకు జరిగాయి. వరల్డ్ స్కిల్స్ పోటీలను 'ఒలింపిక్స్ ఆఫ్ స్కిల్స్' అని పిలుస్తారు. ఈ పోటీలు రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తున్నారు. యువకులు తమ ఆశయాలు సాధించేలా ప్రేరేపించడం, అభిరుచిని వృత్తిగా మార్చుకోవడంలో సహాయం చేస్తుంది. ఈ ఏడాది జరిగిన పోటీలలో 89 దేశాలకు చెందిన యువ నిపుణులు ఐదు రోజుల పాటు వివిధ విభాగాల్లో పోటీ పడ్డారు

## పాఠశాలల్లో ఆటలకు ప్రాధాన్యత పెంచాలి : రామారావు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : విద్యార్థులకు పాఠశాలలో తరగతి గది ఎంత ముఖ్యమో ఆట స్థలం కూడా అంతే ముఖ్యమైనదని పలువురు వ క్త లు పేర్కొన్నారు. మంగళవారం కె.వి.ఆర్ జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ నందు 68వ పాఠశాల ఆటలు పోటీల మండల స్థాయి ఎంపిక కార్యక్రమం జరిగింది.పాఠశాలప్రధానోపాధ్యాయురాలు. కె.జలజ.అధ్యక్షతన జరిగిన సభాకార్యక్రమంలో అతిథులుగా జడ్పిటిసి సభ్యురాలు ఊట్ల నాగమణి , పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ సముద్రాల.రామారావు, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఎం.ఎస్. కె. అర్జున్ లు పాల్గొన్నారు.

## క్రీడలు విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయి

విశాలాంధ్ర-కూచిపూడి : క్రీడలువిద్యార్థులలో మానసిక ఉల్లాసాన్ని కలిగించటంతో పాటు పోటీ తత్వాన్ని కూడా పెంపొందింప చేస్తాయని ఎంఈఓ-2 కే శ్రీలక్ష్మి పేర్కొన్నారు. మొవ్వమండలం కోసూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో మంగళవారం స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలు (సెలక్షన్స్) ను ప్రారంభించిన అనంతరం విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. పోటీలలో పాల్గొన్నక్రీడాకారులు అకుంఠితదీక్షతోఏకాగ్రతతో ఆడి విజేతలుగా నిలవాలని పేర్కొంటూ ఓటమి గెలుపుకు పునాదని ఆమె సూచించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణయతలు(రిఫరీ)గాపి.డీ.లు ఏ. రామారావు,కె. నాగ శివ, బసవయ్య, మండలి మనోహరి, వర్మ, రాజశేఖర్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎమ్మెల్యే యార్లగడ్డ అభినందనలు

విశాలాంధ్ర-గన్నవరం : రాష్ట్ర స్థాయి త్రో బాల్ అండర్ - 19 ఛాంపియన్ షిప్ పోటీల బాలికల విభాగంలో గన్నవరం హైస్కూల్ ప్లస్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు పుట్ట కీర్తి, మాతంగి రితిక లు విశాఖపట్నం లో జరిగిన పోటీలలో కృష్ణా జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించి రజత పతకం కైవసం చేసుకోవడంతో మంగవారం నాడు గన్నవరం శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు గారు అభినందించారు. ఇదే ఉత్సాహం తో సాధన చేసి ఉత్తమ క్రీడాకారులుగా రాణించాలని సూచించారు. అలాగే ఉత్తమ శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన ఫిజికల్ డైరెక్టర్ ధనియాల నాగరాజును ప్రశంసించారు.

## అధికారిక భాషను అమలు చేయాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రోజువారీ అధికారిక పనిలో హిందీని అమలు చేయడానికి అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల పూర్తి బాధ్యతను తీసుకోవాలని డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) నరేంద్ర ఎ పాటిల్ పునరుద్ఘాటించారు 188వ డివిజనల్ అధికార భాషా అమలు కమిటీ సమావేశం మంగళవారం డివిజనల్ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా హిందీ కవి రాంధారీ సింగ్ దినకర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళ్ళు అర్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఆర్ఎం మాట్లాడుతూ డివిజన్ అధికారులు,సిబ్బంది అధికారిక అనువాదాలలో సహాయం కోసం 'కంఠస్థ్ యాప్'ను వెబ్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించాలని కోరారు.అధికార భాషా విధానం లక్ష్యాలను అధిగమించినందుకు అభినందించారు.30% ఉన్న 'నోటింగ్స్' లక్ష్యం డివిజన్‌కు 87.87% ఆశాజనకంగా ఉందని, అదేవిధంగా హిందీలో అందుకున్న ఉత్తరప్రత్యుత్తరాల కోసం హిందీలో సగటున 88 % ప్రత్యుత్తరాలు ఇవ్వడం అభినందనీయమన్నారు. జాతీయ సమగ్రత కోసం అధికార భాష అమలు ప్రాముఖ్యతపై వివరించారు.రోజువారీ పనిలో అధికార భాష అమలులో విజయవాడ డివిజన్ హిందీ విభాగం కృషిని ప్రశంసించారు.విజయవాడ డివిజన్ రాజభాష అధికారి ఎమ్.కె.నాగరాజు ప్రజెంటేషన్ ద్వారా అధికార భాష అమలులో ఈ డివిజన్ సాధించిన ప్రగతిని వివరించారు. రాజభాష యొక్క వివిధ అమలు అంశాలపై,అధికార భాషా విధానం కోసం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో సమన్వయం చేసినందుకు అధికారులు,సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఏడిఆర్ఎమ్‌లు కొండా శ్రీనివాసరావు (ఆపరేషన్స్),పిఆ ఎడ్విన్ (మౌలిక సదుపాయాలు),ఛీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సౌరిబాల,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను అవమానం చేసిన టీడీపీ ఎమ్మెల్యే. దళిత ప్రొఫెసర్ పైన దాడిచేసిన జెనసేన ఎమ్మెల్యే పంతం నానాజీ ల పైన దాడిచేసిన ఘటనల పైన కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని దళిత బహుజన పార్టీ(డిబిపి)జాతీయ అధ్యక్షులు,సుప్రీంకోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. మంగళవారం గాంధీనగర్ లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్ట సభల రూపశిల్పి .బాబాసాహెబ్ డాక్టర్. అంబేద్కర్ పట్ల ఉద్దేశ్యం పూర్వకంగా అవమానం చేసిన వారిపై తగిన చర్యలు సీఎం. చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశం లో దళిత బహుజన పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ఉప్పాడ రామచంద్రరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ జెకె.బాబు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు రాచూరి. విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చవితి మండపాలపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-కృత్తివెన్ను : వినాయక చవితి సందర్భంగా పెడన పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి మండపాలపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని హిందూ పరిరక్షణ సమితి వేదిక డిమాండ్ చేసింది. ఆ మేరకు మంగళవారం తహసీల్దార్ ను కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం తాహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సమాజం నిర్వహించే కార్యక్రమాలపై ముస్లింలు దాడి చేయడం దారుణమని అన్నారు. ఇటువంటి సంఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో దాసరి శ్రీనివాస్ రావు, చేకూరి వెంకటరావు, బాధిత నాగబాబు, బస్వాని నీరాజనం, పిన్నింటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.